R No 1151

1435 grs

Local Records

Restored in 1944-45 from a ms of Mackenzie Collection No (19) 15-3-12. by Sri M. V. Raghavachari

NO 19 - 15-3-12

1 Account of pooloogoontapallavillage in the district of geddalore -

2. ditto - of Anumanapalla ditto in ditto.

3 ditto of Goonnampaud and Mahadevapuram village

4 ditto of aukavadoovillage in ---- ditto.

5 ditto of Akkapalla ditto in ditto

6 ditto of poolaula-cheroowoo ditto in ditto.

7 ditto of the Casoba of Roodravaram ditto in ditto

మ॥ పల్గుంట పల్లి సమేతు పుల్లల చెర్వు తాలూకు గ్రద్ధలూరు సన్ ౧౨౨౨ ఫసలీ
ఆంగీరస సంవత్సరానకు కైఫియ్యతు

శ్రీశైల పర్వతానకు దక్షిణా భాగమందు యిరువయినాలుగు కోసుల మీదను
నీలాచల మధ్యమమందు గుండ్లబ్రహ్మేశ్వరం అనే మహాస్థళము దానికి
ఆగ్నేయ భాగమందు పండ్రెండు కోసుల మీద రావర్ల అనే గ్రామము కలదు. సదరు
రావర్ల గ్రామం పొలిమేర పోగా వాయువ్య భాగమందు పావు కోసు మేరటను
వనె పలుగుండు వుండెను. అక్కడ గ్రామము కట్టేటందుకు యోగ్యంగా వుండి
వుండెను. కందనూలి యిలాకా పాణెం సీమలో వుండే కాపులూరు అనే గ్రామం
లో పొలికాపులు గోపిరెడ్డి పుల్లారెడ్డి వెంకటరెడ్డి యీయిద్దరు రయితాంగం
చేస్తూ వుండి బహుదినాలు జరిగిన తరువాత సరకారుకు రయితులకు మతి
రాకో అయి గ్రామం వలాయించి నందికనుమ దాటి సదరు రావర్ల గ్రామము
ప్రవేశమయిరి. తదనంతరము సదరు గ్రామములో వుండే రెడ్డి కరణాల
వద్దకు పోయి మేము గ్రామము వలాయించి వచ్చినాము. మీ గ్రామములో
వుంటాము అయినా కొంత పొలము తండ్రికె యేర్పరచి యిస్తే గ్రామము కట్టు
తాము అని వారితో చెప్పితే వారు మంచిమాట అని వప్పుకొని కుంబాల
పెదరామప్పదేశాయిగారి దగ్గరికి వచ్చ్యానుకు గోపిరెడ్డి పుల్లారెడ్డిని

వెంకటరెడ్డిని వెంట బెట్టుకుని బోయి వీరు పశ్చిమానను౦చి క్రొత్తగా వచ్చినారు
రాంపర్ల గ్రామము వద్ద పాలివేమరవొగా వత తండ్రికయేశ్వరుని కొలుయిస్తే గ్రామము
కట్టుతున్నాము అని చెప్పినారు. వారికి తప్పులు దయచేసి యిప్పించవలసినదని
సదరు గ్రామము రెడ్డి తరఫాలు మనవిచేసినంతట్లో సదరు పెదరామప్ప దేశాయి
గారు పలుగుంటికి దక్షిణంగా గ్రామం కట్టుమని ఆ పాలానుకు సం॥రము ౧కి౧॥
అయిదు మాడల తాప్పున పయిరు పయి సంవత్సరానికి కొలు యిచ్చిరిగనుక అదే
ప్రకారము వారికి కౌలు నిచ్చి సదరు పుల్లారెడ్డి వెంకటరెడ్డి గారు గ్రామము కట్టినది.
శాలివాహన శకవరుషంబులు ౧౭౩౪ అగునేటి రౌద్రి నామ సంవత్సర కార్తీక
మాసమువొ భావితప్పించి పలుగుంటి వద్ద పల్లె కట్టించినందున సదరు గ్రామా
నకు పలుగుంటి పల్లె అనే నామధేయము జనపార్థమాయెను:—.
సదరు గ్రామము వొ ప్రవేశము అయి కౌలు ప్రకారము వొచ్చుల్లు॥
అయిదు మాడలు రాంపర్ల గ్రామము వొకే చెల్లిస్తూ వుండిరి. యీ ప్రకా
రము కొన్ని సంవత్సరములు జరిగినతరువాత అనుపల్లి ల చెర్వు జల్లి అంతేప్ప
నాయుని కుమారుడు కామారనాయుడు ప్రభుత్వము చేస్తూ వుండె దేశా
యి కుటుంబాల పెదరామప్పగారిని సదరు కామారనాయుని గారు పిలువనం
పించి సదరు పలుగంటి పల్లె అనే గ్రామము మాకు యిప్పించమని అడిగినం
దున సదరు గ్రామము దేశాయి పెదరామప్పగారు కామారనాయుని
వారికి యిచ్చిరి. రెడ్లు గోపిరెడ్డి పుల్లారెడ్డి వెంకటరెడ్డి తరఫాలు రాంపర్ల
వెంకటయ్య భాస్కరయ్య వీరు ఉభయత్రులు వ్యవహారము చేస్తూ వుం
డిరి గ్రామానుకు పశ్చిమం పావుకోసు మీద పోతయ అనే వాడు కుంట

కట్టించినాడు. పశువుల కేలాధారం అయివుండి వుండి అది కొన్ని దినములకు ఖిలమయి పోయెను. తదనంతరము బహాదరువారి ప్రభుత్వములో రాజవర్గములో వుండే దప్పలి వెలుస వీరెడ్డి దురుస్తు చేయించినాడు. కుమారనాయుడనేవారు ప్రభుత్వము చేసి అటుతరువాత కాలము చేసినాడు. వారి తమ్ముడు బసవప్పనాయుడు వచ్చి దొరతనం చేస్తూవుండి పిల్లలు లేకపోకా కాలము చేసెను. ఆయన కుమారుడు భాస్కరనాయుడు కొన్ని దినములు ప్రభుత్వము చేసి కాలము చేసెను. ఆయన కుమారుడు ప్రభాకరనాయుడు వచ్చి ప్రభుత్వము చేస్తూవుండగా మయానా వారి ప్రభుత్వము పోయి బహాదరు వారి ప్రభుత్వము అయి తాలూకాలు జప్తు చేసిరి. కొన్ని దినములు జరిగిన తరువాత సుకేవలు భర్వసాలు యిచ్చి సదరు ప్రభాకరనాయణ్ని పిలువనంపించి పిల్లలు వెరువు సమతు యిచ్చిరి. తరువాత రెండు నెలలుకు కాలము చేసెను. ఆయన కుమారుడు భాస్కరనాయుడు ప్రభుత్వము చేస్తూవుండెను. తర్వాత నుతిరిగి జప్తు వచ్చెను. బహాదరు వారి ప్రభుత్వము పోయి మొగలాయీ ప్రభుత్వము అయిన తర్వాత భాస్కరనాయుడు తిరిగి కొన్ని దినములు ప్రభుత్వము చేసి కాలము చేసెను. తదనంతరము ఆయన తమ్ముడు దివాకరనాయుడు ప్రభుత్వము చేస్తూవుండెను. కుంఫిణీ అమలు అయిన తరువాత దివాకరనాయుడు దేశాంతరము పోయెను. వారి దస్తాలాయి ఖారాపట్టా కు దాఖలా వున్న రెడ్లు కరణాలు.

రెడ్లు:— ౧ గోపిరెడ్డి రామిరెడ్డి ౧ యిల్లంటపు అల్లుడు మొందావిబు గ్గారెడ్డి — కరణాలు — ౧ రాజవర్గ బ్బాం

ఈగ్రామములో శిలాశాసనాలు, తామ్రశాసనాలు లేవు.

ధాన్యాదులు	వృక్షాలు	వస్త్రాలు
∩ జొన్నలు	∩ మర్రిచెట్లు	∩ ముతక చీరలు
∩ సజ్జలు	∩ జువ్వి చెట్లు	∩ ముతక రేకులు
∩ కొర్రలు	∩ తూముచెట్లు	∩ సన్నపరేకులు.
∩ వులవలు	∩ రావిచెట్లు	
∩ ఆముదాలు	∩ అందిరికె చెట్లు	
∩ పెసలు	∩ మామిడి.	
∩ కందులు	∩ చింత చెట్లు	
∩ అనుములు	∩ ముంబనివృక్ష	
∩ అలసందలు	∩ యూదనివృక్ష	
∩ రాగులు.	∩ నేరేడు.	
	∩ దేవదారు	
	∩ రేగు.	

యీగ్రామము పొలములో యెకువ యుసుక యునుము యులేదు.

4 సేద్యము చేయుడమునకు ఉండ్నకము:- అవ్వల్ దున్నేది. తర్వాత రుపట్టినాల్గు బాళ్ళు దున్నేది పెద్ద గుండికె తోలేది. దానికి మెరువ్ర తోలేది. వాన గురిసిన నాడు గొర్రు తోలేది. మెరువు బట్టేది. తిరిగి గుండికె తోలేది. వాన కురిసిన నాడు యిత్తనం వేసేది. వెంబడి బాళ్ళు ప్యాండ గుండికె తోలేది. సెలకు దంతి తోలేది. తిరిగి పదిహేను దినములకు నాలుగు మాట్లు తంత్రి తోలేది. యీ మట్లు నడిచెను. అయితే నాగేటిని దున్ని పెట్టేది. ఈప్రకారము నాలుగునె

బలకు జొన్న పండును పండిన వెనుక కోశేది గూళ్లు వేశేది రెండు దినముల
కు తిరుగ వేశేది. నెల దినములకు [struck] గూళ్లు తోసేది. కంకులు మండె పోశేది
ఆమండె కంకులు సంక్రమణానికి పోగా తొక్కించేది. ఆధాన్యము పొంతర పోసు
కొనేది. కిఫాయతు కంటూ వుండేది.

మౌ॥ ముజుకూరు అష్టదిక్కుల వివరము:–

తూర్పు పొవ్వ కోసు మీద రాంబర్ల కొత్త చెరువు. ఆగ్నేయము పొవ్వ కోసు మీద
రాంబర్ల. ఆదక్షిణాము పొవ్వ కోసు మీద రాంబర్ల నల్లతిప్ప. నైరుతి అరకోసు మీద
ముత్రమూను వాసు పడమట కోసు మీద పుల్లల చెరువు వాయువ్యభాగానకు
పొవ్వ కోసు మీద అచ్చనపల్లెము జరాశినగతి మద్దాయుపల్లె. ఉత్తరము పొవ్వ
కోసు మీద అనమనపల్లె. ఈశాన్యానకు అరకోసు మీద గొంత వరము. ఇవి అష్ట
దిక్కుల [struck] పేళ్లు.

ఈప్రకారము పలుగంటి పల్లెకు కయిఫియ్యతు వ్రాసినది.

౹వ తమ॥ పౌజులాయి సన్ ౧౨౨౧ ఫసలీ మం॥ ఆకువేడు తాలూకా
సిద్ధవూరు సదరు గ్రామం వెలుకొలువాన్ కైఫియ్యతు వ్రాసినది.

సిద్ధవూరి తాలూకా పుల్లల చెరువు సమతు పైకేవు
అనుమనపల్లె గ్రామం కైఫియతు
సన్ ౧౨౨౨ ఫసలీ.

శ్రీశైలపర్వతానకు దక్షిణభాగమందు యిరువయి ఐదు కోసుల
మీద నల్లమలల మధ్యమమందు వుండే ఆదిరంగక్షేత్రము యినలు వంటి

నెమలిగుండం రంగస్వామికి పూర్వభాగమందు నాలుగుకోసులమీద జామ
దగ్గ ఆశ్రమమైనటువంటి సంరభేశ్వర మహాస్థలానకు పూర్వము అర్ధక్రో
సుమీద తుర్మిళ్ల అనే గ్రామము కలదు. ఆగ్రామానకు నైరుతి భాగమందు
కోసుమీదను సదరుగ్రామం పొలిమేర లోగానే మహాదరణ్యము అయివుండివుండె
ను, సదరుగ్రామములోవుండే పశువులు నిరంతరము ఆపొలములోనికిపోయి
మేతమేసి తిరిగి గ్రామముసమీపమందువుండే గుండ్లకమ్మ కువచ్చి నీళ్లుత్రాగు
పర్యంతం సదరు అరణ్యములో పశువులకు మనుష్యులకు ప్రదకేములేకవుండి
వుండెను. అక్కడ గ్రామము కట్టేటందుకు భావితవ్యంబడానుకు కోటవేయుంతే
టందుకు వసతిగావుండి వుండెను. ఈప్రకారము కొన్నిదినములు జరిగిన తర్వా
త సదరుగ్రామము కరణము తుర్మిళ్ల వీరభద్రయ్య సదరు అరణ్యములో
మార్గమందు భావితవ్యంబి వుండెను. ఈప్రకారము కొన్నిదినములు
జరిగిన తరువాత(సదరుగ్రామము కరణము) రాయలవారి ప్రభుత్వ
ములో తూర్పుకొండవీటి సీమనుంచి అనుముల అనుమారెడ్డి అనే
పాకనాటి కాపు సదరు తుర్మిళ్లలో చేరి కాలం చేసేటప్పుడు తనకుమా
రుణ్ణో బొమ్మిరెడ్డిని పిలిచి తనపేరుపెట్టి గ్రామం కట్టించి కోటవేయిం
చమని చెప్పినాను మారెడ్డి కాలము చేసిన పిమ్మట బొమ్మిరెడ్డి పెద్దలు
చెప్పినమాట అతిక్రమించరాదనే జ్ఞానముచేత సదరుగ్రామము రెడ్డి కర
ణాలతావుకువచ్చి మాతండ్రియైనను మారెడ్డి కాలము చేసేటప్పుడు
తనపేరుపెట్టి గ్రామం కట్టించి కోటవేయించమని చెప్పినాడు. నేనుఅదే
ప్రకారము గ్రామము కట్టించి కోటవేయిస్తున్నాను మీపొలిమేరలోగా

స్థళనిర్దేశము చేసి కవ్వులు దయచేయవలెనని మనవి చేసుకున్నందున స
దరు గ్రామం రెడ్డి కరణాలు సదరు అరణ్యములో కుంట వేయించి గ్రామం క
2 ట్టించమని కవ్వులు యిచ్చిరి. అగనుక తదనంతరము వారిచేత కవ్వులు భరవసాలు
తీసుకొని సదరు అరణ్యమందు సదరు ప్రాశన భూమి ఆధారం చేసుకొని ద[illegible] భాగ
మందు తిప్పమీద గ్రామం కట్టించి తమ తండ్రి మాను మారెడ్డి పేర అనుమనపల్లె
అనే నామధేయము యేర్పరచినందున ఆగ్రామానుకు అనుమనపల్లె అనే
నామధేయము జనపాఠము అయినది. తదనంతరము ఆగ్రామా[illegible]నకు స
మీపానే వుత్తర భాగమందు కుంట వేయించి అది మాను మారెడ్డి కుంట అని
నామధేయము యేర్పరచినాడు. శాలివాహన శకవరుషంబులు 1328
లో గ్రామం నిర్మాణం చేసి కుంట వేయించి వూరికి పశ్చిమంగా సమీపానే
పో వేరమ్మ దేవాలయము కట్టించినాడు. యీప్రకారము మజకూరా గ్రామం
నిర్మాణము అయి కొంత కాలము జరిగిన పిమ్మట సదరు గ్రామానుకు - టి
మం అర్ధక్రోసం మీద సదరు బొమ్మిరెడ్డి పినతండ్రి పిల్ల మెట్రయ అనేవాడు పశుసం
రక్షణార్థము కుంట వేయించినందున అది పిల్లమెట్రయ కుంట అనే నామధేయం
జనపాఠము అయెను. తదనంతరము ఉచ్చ్రుత దేవరాయలవారి ప్రభుత్వములో
పండరుకామా బొల్లుగారి కుమారుడు నాగప్పగారు వ్యవహారం చేసేటప్పుడు
పోతిరెడ్డి అనేవాడు సదరు గ్రామము పశ్చిమభాగమందు సమీపానే భూమి తవ్వాం
ముకొని యిల్లు కట్టుకొని కొంత పొలం కండ్రిక యేర్పరచుకొని వున్నందున అది
పోతవరం అని జనపాఠము ~~[illegible]~~ యినది. సదరు పోతవరం పండరు కామా
బొల్లుగారి కుమారుడు నాగప్పగారు స్వస్తిశ్రీ విజయాభ్యుదయ-శాలివాహన

శకవరుషంబులు ౧౫౬౨ అగునేటి శార్వరి నామ సంవత్సర ఆషాఢ శుద్ధ ౧౧ లు
శ్రీమదఖండ జగదారాధ్యులైన తురుమిండ్లు జమదగ్ని ఆశ్రమస్థాన శ్రీ పాపవినాశన
స్వామివారికి నిత్యనైవేద్య దీపారాధనలుకు రంగరంగ వైభవాలుకు సమర్పణచేసి
నారు. దీనికి సురభేశ్వర ములో పాపవినాశన స్వామి దేవాలయములో దక్షిణా
భాగమందు శిలాశాసనము వున్నది. ఈప్రకారము కొన్ని దినములు జరిగినపి
మ్మట రాయలవారి ప్రభుత్వము పోయి మొగలాయి గోలకొండ నిజాం ఆల్లిఖాను
వారి ప్రభుత్వము అయిన తర్వాతను గ్రామము బెచిరాఖు ఆయెను. తరువాత పెరుము
నారసింహనాయుడు అనే బలనాయుడు అనేవారికి కె౫౦౪ పాడుతురిమిట్ల
యర్రబాళెం వగైరా కొన్ని గ్రామాలు జహగీరు అయి వారు ప్రభుత్వము చేస్తూ
వున్న దినములో పడమటి కందనూలు యిలాకా నెగురూరు అనే గ్రామములో
3 శెట్టిబలిజె శరిగియుంటనేయ[illegible]డు అనేవాడు ఆగ్రామములో రయితాంగము
చేస్తూవుండె అమాంత్రసంధిచేత గ్రామము వలాయించినందికేను ముదాటి వచ్చి
అనమన వీడు ప్రవేశమయిరి. అనమన వీటిలో వుండే కాపులు పాలుగుళ్లబసా
రెడ్డి వెదిదండ పాపిరెడ్డి అనే వాండ్లు సదరు తిప్పినేయుడు వెంటబెట్టుకొనేతురు
మిట్ట కాపుకరణాలతో వృకువచ్చి సదరు తిప్పినేయుడు దరిశనంచేయించి
పశ్చిమానను౦చి కొత్తగా రయితులు వచ్చినారు. వీరికి కవులు భరవసాలు
యిచ్చి యేడైనా పకబంద్రిక మర్యదచి వీరిస్వాధీనం చేస్తే గ్రామము కట్టిని
ర్వాహకం చేస్తున్నారు. దయచేసి కవులు యిప్పించమని చన్నారెడ్డి వగైరా
లు మనవి చేసి తిగనుక ఆదేప్రకారము సమ్మతించి సదరు రెడ్డి కరణాలు
చెప్పిన వివరము అనమనపల్లె అనే మజరా గ్రామము చేసి రాయి అయివ్వ

న్నది. ఆ మజరా యిప్పుస్తున్నావు. బస్తీ చేసుకొని కవులు భరవసాలు యిచ్చిరి
గనుక గ్రామము కట్టుకొని బస్తీ చేసినది. రెడ్డి శింగిరి తిప్పనాయుడు కరణము
తురుమిండ్ల పెద అక్కన్న వీరు యిద్దరు వ్యవహారము చేస్తూ వుండిరి. వీరికి
వృత్తరము సామీపాననే అంకాళమ్మదేవాలయము కట్టించినారు. విఘ్నేశ్వ
రుణ్ణి నిల్పినారు. వీరికి వృత్తరముగా నున్న కుంటు షికస్తు అయి వున్నదిగాన
దురస్తు చేయించినారు. తంకేడ పసుబా మయానా ఒబ్బుదీ నవాబ్ ఖాను వా
రికి సుబా ఆయెను. తత్ప్రభృతి కడపసుబా వారికి కం. తురుమిళ్లతో కూడా
స్తు చెల్లుతూ వుండెను. తదనంతరము మయానా వారి ప్రభుత్వములోనే వ్య...
సంవత్సరములో పుల్లలచెరువు పాళెగరు జె ప్రభాకర నాయణి వారికి గ్రామం
జవాగీరు ఆయెను. తదారభ్య ప్రత్యేకము మువ్వంజె అయినది. సదరు ప్రభా
కరనాయుడు ప్రభుత్వము చేస్తూ వుండగా విక్రుతి సంవత్సరములో కొన
సింగసాని పల్లె నుంచి శనగతిమ్మ అనే గొల్లవచ్చి కొప్పుకరణాల వుఖాంత్రం
తవులు తీసుకొని మువ్వంజే గ్రామానుకు పావుకోసు మీద వాయువ్య భాగమందు
4 పల్లె కట్టించి భావి తవ్వించుకొని అక్కడ నివాసము చేసుకొని వున్నందున
ఆ మజరా గ్రామానుకు శనగతిమ్మయపల్లె అనే నామధేయము జనపా
ఠమాయెను. సదరు మజరా గ్రామానుకు దక్షిణము సమీపాననే పసువు
ల సంరక్షణార్థము కుంటు వేయించినాడు. అది శనగతిమ్మయకుంటు
అని జనపాఠము ఆయెను. మువ్వంజె గ్రామానుకు యీశాన్య భాగమందు
పావుకోసు మీదను పూతంశెట్టి కృష్ణమ్మ అనే శెట్టిబలిజ సదరు గ్రామంలో
వుండే అక్కడ బావి తవ్వించుకొని విక్రుతి సంవత్సరములో అక్కడ యిల్లు

కల్లుకె వున్నందున ఇదివరకె మజరా ఆయెను ఆ మజరా గ్రామానుకు [illegible]తం సెట్టికృష్ణమ్మపల్లె అనే నామధేయము జనపాతము ఆయెను. సదరు గ్రామానకు దక్షిణము సమీపాన నేకుంట వేయించి వనము వేయించినాడు. ఈప్రకారము సదరు మవృంజె మజురా మయూనా వారి ప్రభుత్వము ఆఖరు పర్యంతరము ప్రభాకరనాయణి వారు ప్రభుత్వము చేసిరి. తరువాత మయూనా వారి ప్రభుత్వము పోయి బహాదరు వారి ప్రభుత్వము ఆయెను. గ్రామము జప్తి అయిన తరువాత రెండు నెలలకు ప్రభాకర నాయుడు వారు కాలము చేసిరి. బహాదరు వారి ప్రభుత్వములో శుభకృతు సంవత్సరము సదరు మవృంజె గ్రామానుకు సమీపాన దక్షిణ భాగమందు తిప్పమీద గ్రామస్తులు బురుజు బెట్టించి వూడెం పెట్టించినారు. మవృంజె గ్రామానుకు యీశాన్య భాగమందు ఒర పాంవుకోసు మీద శిరిగె .... ..పాప యచింతవనము వేయించినాడు.

బహాదరు వారి ప్రభుత్వము పోయిన తరువాత మొగలాయి ప్రభుత్వము ఆయెను. సదరు ప్రభాకరనాయణి కొడుకు భాస్కర నాయణి వారికే గ్రామము ఆయెను. వారు ప్రభుత్వము చేస్తూవుండి కాలము చేసిరి. వారి తమ్ముడు దివాకర నాయణి వారు ప్రభుత్వం చేస్తూవుండగా కుంఫిణీ వారి అమలు ఆయెను ఇదిగాక యీ గ్రామములో శిలాశాసనాలు తామ్రశాసనాలు ~~[illegible]~~ మరేవి లేవు. యినుప యిసుకలు యినుప రాళ్లు పత్రాలగనులు వగైరాలు లేవు.

5 ధాన్యాలు ౧ రాగులు ౧ వరిగెలు ౧ ఉనుములు ౧ వులవలు ౧ ప్రత్తి
౧ పచ్చ జొన్నలు ౧ కొర్రలు ౧ కందులు ౧ అలసందలు ౧ గోధుమలు ౧ బుడమ
౧ సజ్జలు ౧ అరిగెలు ౧ పెసలు ౧ సెనగలు ౧ ఆముదాలు - వడ్లు

గ్రామానకు ఉన్న దిక్కులు:- తూర్పు పావుకోసు మీద నవ్వతవరము గ్రామము బస్తీ:- ౧ ఆగ్నేయానకు కోసు మీద ఉసుమునవీడు గ్రామం బస్తీ.
౧ దక్షిణము అర్ధక్రోసు మీద రావర్లగ్రామము బస్తీ వున్నది.
౧ నైరుతి అరపావు కోసు మీదను పల్గుటిపల్లె గ్రామము బస్తీ వున్నది.
౧ పశ్చిమాన కోసు మీద వుల్లలచెరువు గ్రామము బస్తీ వున్నది.
౧ వాయువ్యానకు అర్ధ కోసు మీద ఉక్కపల్లె అనే గ్రామం బస్తీ వున్నది.
౧ ఉత్తరానకు కోసు మీద మం॥ తురిమిళ్ల గ్రామము బస్తీ వున్నది.
౧ ఈశాన్యానకు కోసు మీద ముదారుపల్లె మజరా గ్రామము బస్తీ
పూర్వము కయిఫియ్యతు వ్రాశిన వారి వంశస్తులు మోలి సనే ౧౨౨౨ ఫసలీ దస్తాలాయి జారాపట్టాకు దాఖలా శిరిగిరి సుబ్బయ్య కరణము తుర్లిళ్ల శేషప్ప గుమాస్తా లింగరాజు అప్పయ్య. ఈ ప్రకారము గ్రామము కట్టుబడి మొదలుకొని ఆయాలాంగ్రముగా కైఫియ్యతు వ్రాసినది. యింక మాహాజులాయి సనె ౧౮౧౨ ఫసలీము॥ ఉసవీడు తాలూకా గ్రిద్దలూరు మెకాముకు వ్రాశినది.

మద్రంజె గుణంపాడు వ మహాదేవపుత్రు ~~...~~
~~...~~ యాంరెండు గ్రామాల కైఫియ్యత్తు సమ్మతు
యుస్వాపూరు తాలూకా గిద్దలూరు.

మద్రంజే గుణంపాడువ మహాదేవపూత్రు సమ్మతు బస్వాపురం తాలూకా గిద్దలూరు సదరు గ్రామాల కైఫియ్యతు గ్రామాలు రెండు.

శ్రీశైల పర్వతానకు నైరుతి ప్రదేశమందు ముప్పయి కోసుల మీద మహానంది క్షేత్రము. ఆ మహానంది క్షేత్రానకు ఆగ్నేయభాగమందు యెనిమిది కోసుల మీద ఘూని కొండ సదరు ఘూని కొండయందు వల్కలమహాముని ఆశ్రమమందు వక నది వుత్పన్నమయి వుండగా ఆ నదికి వల్కలానది అని జనపాఠము అయి వుండెను. ఆ వల్క పేరు నది కుందునదిలో కలుస్తూ వున్నది. ఆ ఘూని కొండ నుంచి వుత్పన్నం అయిన నది వల్కలానదికే దక్షిణభాగమందు కొండవుం

2 డగా యీ కొండకు దక్షిణభాగం యెనిమిది కోసుల మీదట అహోబిలా/న్నుంచి శ్రీ నృసింహస్వామి గుహ యేర్పరచుక యీ ఘూని కొండ వల్కలానదికి దక్షిణభాగము కొండకు నివసెను. అందు మీదట శాలివాహనశకవరుషంబులు ౧౩౩౧ సంవత్సరము శ్రీమన్మహామండలేశ్వర వీరబరాజు నృసింహదేవరాయలు వారు ఆనెగొంది పట్నం నివాసము చేసుక భూమండలము ప్రభుత్వము చేసే వారై స్వరాజ్యం విచారించవలెననే అభిప్రాయము చేత ప్రయాణమయి యీ రాజ్యానకు వచ్చి నందేల అనే గ్రామానకు ప్రవేశమయి వుండగా శ్రీ నృసింహస్వామివారు స్వప్నమందు వచ్చి యీ నృసింహదేవరాయల వారితో చెప్పిన వృత్తాంత మేమంటే మేము నందేల అనే గ్రామానకు అయిదు కోసుల మీద శ్రీ అహోబిలాన్నుంచి వేంచేసి స్వయంగుహానిర్మాణ

3 ము చేసుక తను మమార్గములో వల్కలానదికి దక్షిణభాగమందు గుంట మీద నివ్వసినాము. సమస్త ప్రజలు మమ్ముల ఆరాధన చేయవలసిన యోగం వున్నది గనుక ఆ స్థలమందు ఆ గుహా ముందర ముఖమండపము నిర్మాణం చేసి వుత్సవ విగ్రహాదులు చేయించి ప్రతిష్ఠ చేసి నిత్యోత్సవ పక్షోత్సవ

మాసోత్సవ సంవత్సరోత్సవ నిత్యతళిహోబిహారాధనలు నడిపించవలెనని స్వప్నమందు
ఆస్వామివారు ఆనతిచ్చిరిగనుక ఆనృసింహదేవరాయలువారు కొండపరికించ్చిబ
యలుచేసి ఉదేప్రకారము గుహాబయలుపరచి ముఖమండపములు కట్టించి నిత్యోత్సవ
పక్షోత్సవ మాసోత్సవ సంవత్సరోత్సవ నిత్యతళిహోబిహారాధనలు నడిచేటట్టు నిర్ణ
యము చేసి యీప్రకారము పూజచేసేటందుకు నందెలనుంచి నంబి చెర్వ్వయ ఉనే నా
4 మధేయముగల ఆచార్యులను నిశ్చయము చేసి స్వామికి పూజారాధనలు దూరాననుంచి
నడిచేది ప్రయాససాధ్యమందు గ్రామము వుంటేనే గాని స్వామికి ఆరాధన నడువదని
ఆనృసింహదేవరాయలు వారు వచ్చి ఆస్వామి వున్న గుట్టకు పశ్చిమ భాగమందు
రెండు కోసుల మీద వల్కవేటిగట్టు అనే రేళ్లు వుండగా ఉక్కడ గుండము వున్నందున
సమృద్ధిగా వుదకము వుండగా వాగడ సిద్ధులు తపస్సు చేస్తూ వున్న జాగాన గ్రామ
నిర్మాణము చేసేటందుకు జాగా వున్నదని వారి మనస్సున నిశ్చయించి గ్రామము
నిర్మాణము చేసి ఆగ్రామానకు నామధేయము గుణంపాడు అని యేర్పరచి
ఉప్పుడు గ్రామానకు పండెండు ఆయగాండ్లు బారాబలుతులు యేర్పరచి
. మొంటూడికాపు మెర్పసీమనుంచి వచ్చినాడుకనుక ఆకాపుపేరు యెర్రలింగా
రెడ్డి ఉనేవానికి గుణంపాటి గ్రామము రెడ్డి మిరాశీకి నిశ్చయము చేసి వుంచిరి
5 కర్ణీకానకు గుణంపాటి గ్రామానకు పశ్చిమ భాగమందు ముప్పావు కో
సుమీద శిరువళ్ల సీమలో బోయలకుంట్ల అనే గ్రామములోనుంచి సర్వరాజు
దేవరరాజు వొబరాజును పిలిపించి కరిణీకె మిరాశీ నిశ్చయము చేసి
వుంచిరి. పౌరోహితులు ఆబోయలకుంటనుంచే బూదిపూడి పెరుమా
ళ్లావధానులను పిలిపించి పౌరోహిత స్వామ్యం ఇచ్చి [illegible]

చేసిరి. తలార్లను బోయీలకుంట నుంచి పిలిపించినారిగాడు అనేవానికి తలారి
మిరాశీయిచ్చినిప్పిరి. వడ్లవాండ్లను గుణాంపాటికి వుత్తరభాగమందు ముప్పావు
కోసుమీద గాజులపల్లెవుండగా వడ్లపనికి గాజులపల్లె వడ్లనందిబత్తుడు అనేవా
నికి గుణాంపాటి గ్రామము వడ్లమిరాశీ నిశ్చయము చేసి/నిచిపిరి. కమ్మరవాండ్లను
గాజులపల్లె దగ్గర నుంచి పిలిపించి కమ్మరి శాంబరి అనేవానికి మిరాశీయిచ్చినిపిరి.
కుమ్మరతనానికి గాజులపల్లె కుమ్మర శివ్వణికి కుమ్మర మిరాశీయిచ్చినిపిరి. చాక
6 లివాన్ని గుణాంపాటికి నైరుతిభాగమందు బరవళ్లి గ్రామం నుంచి చాకలి నరిసి
గాడు అనేవాన్ని గుణాంపాటి చాకలి మిరాశీయిచ్చినిపిరి. మంగలివాన్ని బి
రువలి గ్రామము నుంచి పిలిపించి మాయగాడు అనేవానికి మంగలి మిరాశీ యే
ర్పరచినిపిరి. మాలవాండ్లను పొన్నపాటి నరిసిగాడు మల్లెలవెంగడు బుర్రినం
దేలుగాడు ముగ్గురిని మిరాశీలు యిచ్చినిపిరి. మాదిగె నల్లవాడు అనేవానికి
మిరాశీ యేర్పరచినిపిరి. ఈప్రకారము యేర్పరచి గ్రామము బస్తీచేసి శ్రీ
నృసింహస్వామికి తళిహోదాపారాధనలు నడిచేటట్టు నిశ్చయము చేసి గ్రా
మము హో శివకేశవ్యులు లేనిది గ్రామము వుండరాదని గ్రామానుకు పూర్వభా
గమందు గ్రామస్తులు గోపాలస్వామి దేవాలయము నిర్మాణము చేసి శ్రీనృసిం
హ్యులపూజ చేసేవారినే గోపాలస్వామి పూజ చేసేటట్టు నిశ్చయము చేసి
నిపిరి. ఈదేవాలయము సమీపమందే వుత్తరభాగమందు శివాలయము
7 కట్టించి నందికేశ్వరుడు నామధేయము చేసి ఆనందీశ్వరుని పూజ చేసే
టందుకు తంబళ్లచంపివాడు అనే నామధేయము గలవానిని నిపిరి
వానికి మిరాశీ యేర్పరచిరి. ఈప్రకారము నృసింహదేవరాయలు

త్వము ఆప్తైరు ఉయినతరువాత కృష్ణదేవరాయలవారి ప్రభుత్వము శాలివాహన
శకవరుషంబులు ౧౩౫౫ (1433) ఆగునేటి ఆనంద నామసంవత్సరము ఆర
భ్య శాలివాహనశకవరుషంబులు ౧౩౮౬ (1464) ఆగునేటి తారణనామసం
వత్సర జ్యేష్ఠ శుద్ధ ౯ ఆదివారము పర్యంతరము కృష్ణదేవరాయలవారి ప్ర
భుత్వము సమాప్తి ఆయెను. ఆతరువాత ఆతవారి భాగ్యనమునుంచి శ్రీమన్మహా
మండలేశ్వర తిరుమలదేవరాయలువారు ప్రభుత్వము చేస్తూ వుండగా శాలి
వాహనశకవరుషంబులు ౧౩౯౦ (1468) ఆగునేటి సర్వజితు నామసంవ
త్సరములో జిల్లెపెదుగు లింగప్పనాయుడు అరణ్యములో నివాసము చేసుక
వుండి గ్రామాదులకు/వచ్చి గ్రామస్తులగుండా మేము సంస్థానికులము. మేము
అరణ్యములో నిరాధర్యన వున్నాము. మాంకు ఖర్చు వెచ్చాలకు లేదని అడిగి
8 కాలక్షేపము చేసుకుంటూ వుండగా యీసమాచారములు తిరుమలదేవరా
యలువారికి మెరుకపడి ఆలింగప్పనాయుణ్ని పిలిపించి అప్పుడు వారిపూ
ర్వోత్తరము విచారించి మీరు అరణ్యములో వుండవలసినది. మీరు
ఉండేటందుకు స్థళము మీకు ఖర్చుకునడిటు/టేటందుకు గ్రామాదులు
యేర్పరచి యిస్తున్నాము. అనుభవించుక మాకాలు వ్రాలో వుండమనిదయ
చేసి కొంత అరణ్యస్థళము నిర్దేశము చేసి యిచ్చియీ అడవిలోని అంతర
భూతముగా యీగుణంపాడు గ్రామము యిచ్చినవారైరి. ఆపెదుగులిం
గప్పనాయుడు కొన్నాళ్లు కాలక్షేపము చేసి కాలము చేసెను. ఈయన
కుమారుడుగు బవేనేడు యితనికి చిన్నపనేడు యితని కొమారుడు
మహాదేవప్పనాయుడు ఈప్రకారము పెదుగు లింగప్పనాయుడు

యతు మహాదేవప్పనాయుడు పరియంతరము కాలక్షేపము చేసుకుంటూ
కాలాలు జరిగిన మీదట సదరు మహాదేవప్పనాయనిం మున్నంతరము శా
9 శాలివాహన శకవరుషంబులు ౧౪౭౦ అగునేటి ప్లవంగనామసంవత్సరము
లో మహాదేవప్పనాయడు గ్రామాలు అనుభవిస్తూవుండగా ఆనంద నామసంవ
త్సరములో ఆగుణాంపాటి గ్రామములో తోటబలిజెలు మాకా నరిసింహు
డు జక్కులరమణాయ్య వీరు సేద్యంచేస్తూవుండి గ్రామంలో వున్న కాపుదనా
నుకు వీరికి సరిపడక వారిలో వారు తొక్కులాటపడి జల్లి మహాదేవప్ప
నాయనికి వారి తావుకు నరిసింహుడు రమణాయ్య యిద్దరు పోయి ఆగ్రామంలో
కాపుదనానుకు మాకు సరిపడవేదు. ఆగ్రామము పాలములో మేము గ్రామ
ముకట్టించుక వుండేము. ఆగ్రామములో వుండేది లేదని వీరు మందలించు
కున్నందున ఆమహాదేవప్పనాయ ఆమాటకు సమ్మతించి ఆనరిసింహాయ్య
రమణాయ్యను వెంటతోసుక గుణాంపాటి చెతుర్దిక్కులు చూచి గుణాంపాటి
10 పూర్వభాగమందు ముప్పావు ౹౹౦ కోసు మీదను వల్కులానదిసమీపమం
దు దక్షిణాభాగమున్ను యీస్థళము వసతివున్నదని అక్కడ స్థళనిర్దేశముచేసి
ఆమహాదేవప్పనాయనిపేరిట గ్రామం గుణాంపాడు గ్రామం పొలంలోను
నూతనంగా గ్రామంకట్టించి ఆగ్రామానకు మహాదేవపురం అనేపేరుపెట్టిరి.
అప్పుడు ఆగ్రామానుకు బారాబలవతి ఆగుణాంపాటి వారిని పండెండు
ఆయగాండ్లను నిశ్చయముచేసి ఆగ్రామానుకు సర్వరాజు జం[illegible]జు
గారినికరిణీకానికి నివ్వి ఆమాకా నరిసింహానికి జక్కులరమణాయ్య
కు రెడ్డితనము నిశ్చయముచేసిరి ఆదినం ఆరభ్య గ్రామం బస్తీ చేసుక

వుండెను. ఇట్లా వున్న పిదప ఆయిద్దరితో మాకొనర్చిన్నా కొమారుడు
వెంకటు ఆ వెంకటుకు పోబయ్య ఆ పోబయ్యకు నర్సింహుడు అంతటు వానికి
సంతతి లేక వృత్తినష్టం అయెను. ఇద్దరితో వకడు వృత్తనష్టము అయెను
గనుక రమణాయ్య అనే రెడ్డి మహాదేవపురం రెడ్డితనము చేస్తూ గ్రామంలో
॥ శివకేశవులు లేని ది గ్రామము వుండరాదని గ్రామానుకు పశ్చిమ భాగమందు
గోపాలస్వామి దేవాలయము కట్టించి నిత్యతళిహా దిపారాధనలు నడిచేటందుకు
ఆ నృసింహస్వామి పూజ చేసే ఆచార్యులను నిశ్చయము చేసెను. ఈ గోపాలస్వా
మి దేవాలయానుకు దక్షిణ భాగమందు ఒంటున శివాలయము కట్టించి
బ్రహ్మేస్వరుడనే లింగము నిల్పి ప్రతిష్ఠ చేసి ఆబ్రహ్మేశ్వరుని పూజ చేసేటం
దుకు గుణంపాటి దగ్గర పూజ చేసే వాని సంబంధం వాని ముసమడు శర
భడు అనే వాణ్ణి పూజ చేసేటందుకు మిరాశీ స్థితి యేర్పరచి నిలిపి ఆగ్రా
మానుకు పూర్వ భాగము ఒరకోసు మీద పెద్ద చెరువు చిన్నచెరువు
రెండు చెరువులు కట్టించి గ్రామము బస్తీ చేసుకవుండెను. ఆ రమణాయ్య
కుమారుడు వెంకటు. వెంకటుకు మారుడు రమణాయ్య. రమణాయ్యకు
మారుడు వెంకటుచలం. వెంకటుచలం కొమాళ్లు పెద్దవాడు చార్వప్ప
రెండోవాడు వెంకటు రాముడు. మూడోవాడు వెంకటు కృష్ణమ్మ నా
ల్గోవాడు చిన్నకృష్ణమ్మ. ఈ నలుగురితో వెంకటురాముడనే వాడు సర
కారు పని చేతిరుగుతూవున్నాడు. గుణంపాటి గ్రామానుకు రెడ్లు శివ
—1 ఒరవులు సంతతి తపసీలు. వెయదటు మొటూ ... కొప్పు మొర్వలింగారెడ్డి
— అతనికుమారుడు పూసంరెడ్డి ౧ అతనికి వెంగళరెడ్డి ౧ అతనికి పాంపి

రెడ్డి౹ అతనికి పెదఅయ్యప్పరెడ్డి౹ అతనికి సాగిరెడ్డి౹ అతనికి అయ్యప్పరెడ్డి
౹ అతనికి వెంగళరెడ్డి౹ గుణాంపాడు కరణాల వివరము. సర్వరాజుకుమారుడు
సర్వరాజు౹. అతనికుమారుడు జంగంరాజు౹ అతనికుమారుడు బుచ్చిరాజు౹ అతని
కుమారుడు అక్కిరాజు౹. అతనికి జంగంరాజు౹ అతనికి నాయిలు౹ అతనికిసు
బ్బయ్య౹ ఆసుబ్బయ్యకు యిద్దరు కొమాళ్లు శేషయ్య-నందిరాజు౹ శేషయ్యసం
తతి - శేషయ్యకు గురవప్ప౹ యీగురువప్పకు ముగ్గరాముడు. నందిరాజుకు
మాళ్లు యిద్దరు సుబ్బయ్య౹ శేషయ్య౹ సుబ్బయ్యకు గుండప్ప శేషయ్యకు దివా
కరుడు౹. రామచంద్రుడు౹. దేవప్పరాజుసంతతికి సోబరాజు-బుచ్చిరాజు
అతనికి శేషాచలము అతనికి నారప్ప అతనికి తిమ్మరాజు అతనికి లింగరా
జు. అతనికి సుబ్బయ్య. అతనికి చన్నప్ప. ఈప్రకారము పూర్వానునుంచి
వుండే సంతతి పేర్లు వ్రాయడం అయినది. ఈగుణాంపాడు మహాదేవపురం
13 యీరెండు గ్రామాలయందు మెట్టభూమి. ఈరెండు గ్రామాలయందువుండే
మెట్టభూమిలో పండే ధాన్యాలు వివరము. [illegible]లు౹ ఆరికెలు౹ ఆముదాలు
వులవలు౹ కందులు౹. యీప్రకారము ధాన్యాలు పండుతూ వున్నవి. వస్త్రాలు
ముతక తోకలు ముతక పోర్వ్యలు యీప్రకారము అవుతూ వున్నది. యీప్ర
కారము కైఫియ్యతు వ్రాయించినది గుణాంపాడు కరణము చన్నప్ప
గుణాంపాటిరెడ్డి మెట్ట వెంగళరెడ్డి మహాదేవపురం కరణం గురువప్ప
రెడ్డి జక్కుల వెంకటరాముడు యీనలుగురున్ను పూర్వం వర్తమానం వ్రా
యించినారు. కనుక చక్కగా దరియాప్తు చేసి వ్రాసిన కైఫియ్యతు
సం౹౨ వమహో ౹కటలోబరుసనెగ౹౭ యుసహెము హోదేవపురం మెట్టరామ[illegible]

వ్రాసినది ఆనందరావు గుమాస్తా యిలాకే కర్నల కాల్ల మక్కెంజె సాహెబు సర్వ్యేయర్ జనరల్.

మచ్చంజె ఆకవేడు తాలూకు గిద్దలూరు సమ్మతు పల్లల చెర్వు సదరు గ్రామం కైఫియ్యతు తెనుగు అక్షరాలు. ఆగష్టు ౨ తాలూకు ౧౮౧౨ సం॥ —

తాలూకు గిద్దలూరు పైకి సమతు పల్లల చెర్వు పైకి ఆకివీడు కైఫియ్యతు

శ్రీశైల పర్వతానకు దక్షిణభాగమందు యిరువై నాలుగు కోసుల దిగువను నీలాద్రి మధ్యమందు బ్రహ్మాదేవుడు యీశ్వరుని గూర్చి తపస్సు చేస్తూ బహుదినములు వుండగా యీశ్వరుడు ప్రత్యక్షమయి నీకు యేమి వరము కావలెనని అడిగినందున బ్రహ్మాదేవుడు యాచించినది. నా పేర నీవు లింగ స్వరూపుడవై నిచ్చి నా పేరు నిల్పుమనెగనుక తదారభ్య బ్రహ్మేశ్వరము అని జనపాఠము ఆయెను. ఆస్థలమందు తపస్సు చేసే సమయమందే వాయువశాత్తు ప్రాగ్భాగాన కమండలము వత్తిగిల పడెను గనుక ఆ ప్రదేశం ప్రవహించుట నదీ రూపము ఆయెగనుక ఆ జలం కమండలోదకంగను కగుండి కానది ఆయెను. ప్రాకృత భాష చేత గుండకమ్మ అని జనపాఠమాయెను. ఈ అర్థం శ్రీశైలపురాణమందు చెప్పబడినది. కుండిగా బ్రహ్మేశ్వరము అని స్థలము ప్రసిద్ధము —

తర్వాతను కలియుగమందు శాలివాహనశకవరుషంబులు ౧౦౦౦ అగు
నేటి కాళయుక్తి నామ సంవత్సరము గోలకొండ రాజులు శ్రీమన్మహామండలే
శ్వర అప్రతిమ మల్లికందనూలు గోపాలరాజు గారు ప్రభుత్వము చేస్తూవుండ
గా వారి తాలూకు రామరాజయ్య గారు వచ్చి యీస్థలమందు పల్లెను కట్టిం
చుకొని ప్రభుత్వము చేస్తూవుండిరి. బ్రహ్మేశ్వర స్వామి వారికి నైవేద్య దీపారాధన
౨ వృత్తి మాలు నడిపిస్తూవుండిరి. గుండ్ల బ్రహ్మేశ్వరం అని జనవార్తయాయెను
ఈ పల్లెనకు యీశాన్య భాగానకు మూడుకోసుల మీద పుల్లమూడు
కొండ వుండగా ఆకొండ రాజు గారు చూచి యిది దుర్గానకు యోగ్యముగా
వున్నదని ఆ కొండ మీద దుర్గము కట్టించి కింద గ్రామం నిర్మాణము చేసివుం
డిరి. పుల్లమూరు దుర్గమని జనవార్త మాయెను. యీ పల్లెనకు నాలుగు
కోసుల మీద ప్రాగ్భాగమందు శాలివాహనశకము ౧౦౦౪ అగునేటి దుందుభి
సంవత్సరము వారి రాజుగారి ఆవులబోయిలు పెద్దివింటి గొల్లలు పెద్దిగాడు
అనేవాడు గోసంరక్షణ నిమిత్తమై ఆస్థలమందున బహుదినములు నివాసం
చేసివున్నందున అక్కడ గృహాలు కట్టుకున్నందున పెద్దినేనిపాడు అని జనవార్త
మాయెను. సదరు గ్రామానకు ప్రాగ్భాగమందు మూడుకోసుల మీదను
రాజుగారి పాలకే బోయుడు ముతరాచవాడు బొజ్జనపల్లె బొజ్జడు అనే
వాడు ఆస్థలమందు వూరు కట్టుకొని పశువుల సంరక్షణ నిమిత్తమై
కుంట వేయించుకొని గ్రామానకు భావి త్రవ్వించుకొని. బహుదినములు
కాలక్షేపము చేస్తూ వుండెను గనుక బొజ్జనపల్లె కుంట అని జనవార్త
అయినది శాలివాహనశకవరుషంబులు ౧౦౧౦ అగునేటి విభవ సంవ

శ్రీర కార్తీకశుద్ధ ౧౪లు. శ్రీమన్మహామండలేశ్వర రామరాజయ్యగారువచ్చి
బజ్జనపల్లె గ్రామానకు కోసున్నర మీదను యెరగరదిన్నె మీద గ్రామనిర్మాణం
చేసి అక్కడ నివాసము చేసిరిగనుక పూర్వము యెరగరదిన్నెపాడు అని జన
పాఠము ఆయెను. ఆస్థలమందు శిలాశాసనము వున్నది. శాలివాహన
శకవరుషంబులు ౧౦౧౦ యీగ్రామానకు అరకోసుమీద దక్షిణము ఆరాజు
గారి ఆవులుగాచే పెద్దివీటిగొల్లవాండ్లు గోసంరక్షణము నిమిత్తము ఆస్థల
మందుయిండ్లువేసికొని శానాదినములు నివాసముచేసినందున రాజుగారు
చెరువుకట్టించినందున దొడ్డివీటి చెరువు దాంటి వీడుపాడు అని జనపాఠమ
యినది. ఆగ్రామానకు ప్రాగ్భాగమందు కోసుమీదను తాటివనం విస్తారమువు
న్నందున యీడిగెవాండ్లు వనసంరక్షణము చేస్తూ యిండ్లువేసుకవున్నం
దున గ్రామం యేర్పడెగనుక తాటిపాడు అని జనపాఠమాయెను.
యెరగడదిన్నెగ్రామానకు అరకోసుమీద రామరాజయ్యగారి భావమర్ది
చందెలరామచంద్రరాజుగారు ఆస్థళము మాచి అక్కడ చెల్లా[redacted]ము
నిర్మాణము చేయవలెనని చెల్లాకట్టించి రామచంద్రకోట అని నిర్మాణము
చేసి గ్రామము కట్టించిరి. శాలివాహనశకవరుషంబులు ౧౧౨౪ అగు
నేటి విజయసంవత్సరము యీగ్రామము నిర్మాణము ఆయినది. తాటిపాటి
గ్రామానకు వుత్తరము కోసుమీద రామచంద్రరాజుగారి కొమారుడు
దువ్వూరాజు పౌత్రకుమారుడు శింగరాజు ఆస్థలమందు మారేడుచెట్లువిస్తార
వుండగా ఆ స్థళము మాచి గ్రామనిర్మాణము చేయవలెనని గ్రామం
కట్టించి మారెళ్లమడక అని పేరుపెట్టించిరి శింగరాజుగారు శ్రీశైల

యాత్రపోయి పాతాళగంగలో స్నానము చేసేటప్పుడు శ్రీమల్లేశ్వరస్వామి
వారిభక్తుడు మైలారు ముద్దు అనే భక్తుడు వల్ల మాకు అగ్రహారము యివ్వం
చమని యాచించెనుగనుక మహాసంతృప్తుగా పృత్యాతాలమందు మారెళ్ల
మడక అనే గ్రామము అగ్రహారము యిచ్చెను. శాలివాహనశకవరుషంబులు
౧౧౪౮ అగునేటి విజయ సంవత్సర శ్రావణ బహుళ ౫ గురువారం యిందుకు
శిలాశాసనము రామచంద్రకోట పావృకొసుమీదను దక్షిణభాగమందు
శాసనంవున్నది. మర్ల మడకపాడు అనిజనవాడ్కము అయినది. శాలివాహన
శకవరుషంబులు ౧౧౯౭ అగునేటి మన్మథ సంవత్సర చైత్రశుద్ధ ౫ గురు
వారము ఆనూరు దుర్వ్యమహారాజు మైలారుపెద్దికి మాన్యము యిచ్చినది
యీశిలాశాసనము యెర్రపంపలిలో వున్నది. సదరుపెద్దినేనిపాడు కట్టిం
చిన పెద్దివేటి గొల్ల పెద్దినేడు తోడబుట్టిన చిన్నది ఆకెమె అనే పేరుగలది
4 అన్నయింట్లో కొనాదినములు వుండెను. ఆచిన్నదానియందు మంత్ర
సామర్ధ్యం సప్తకోటిమహామంత్రాధికారిణై పెద్దపులులు యెదురు
గావస్తే ఆవులదొడ్లో తోలు వేటట్టు సామర్థ్యం వుండెను. ఆచిన్నది అన్న
తోగుద్దులాడి యింట్లో వుండక యరగడదిన్నెపాడు అనే గ్రామానుకు ప్రా
గ్భాగమందు పావృకొసుమీద అరణ్యములో చిన్నకుంట వుండగా ఆధా
రము చేసుకొని అక్కడ యిల్లుకట్టుకొని వుండెను. ఆయింటి దగ్గర
గోసంరక్షకులు పదియిండ్లవాండ్లు చేరిరి. అకుడు గ్రామంయేర్పడె
నుగనుక ఆకెమ అనే చిన్నది ప్రథమతా యిల్లుకట్టుకున్నందున
ఆకవీడు అనిజనవాడ్కమాయెను కొన్ని దినములు జరిగిన వెనుక..

గ్రామానుకు రెడ్లు నగనాలు వచ్చిన వివరము శాలివాహన శకవరుషంబులు
౧౫౦౦ సర్వజిత్తు సంవత్సరములో గోలకొండ యిలాకా గుద్దంటి శీమలో అ
మరవాది తాలూకు దేశాయి అమరవాది రామప్ప అనేవారు దేశాయి మిరాశీ
అనుభవిస్తూ వుండిరి. బహు దినములు జరిగిన తరువాత సరకారు వారికి
బాకీయుతరాజీ అయి అక్కడ వుండే దానికి నిభావు చేత దేశాయి మిరాశీ విడిచి
పెట్టి చిన్నవారితో కూడా వచ్చి మూవర్గ సమేతు పైకి తాళ్ళపల్లె అనే గ్రామం
చేరిరి. ఆ గ్రామములో మిరాశీ సంపాదించుకొని సుబ్బరాజుగారు ఆ గ్రా
మానకు సామంతులు అయి నగాడ్రా కొన్ని దినములు కరిణీకము చేస్తూవుం
డిరి. సూరారపాపిరెడ్డి చన్నారెడ్డి నందిరెడ్డిగారు ముగ్గురు అమరవాదిలో
వుండిరి. దేశాయి రామప్పగారికి అవాంతరము వచ్చి యీవల రావలసిన
5 వారై వుండగా దేశాయి రామప్పగారితో చెప్పిన వుత్తరం. మీరు స్థళం విడి
చి పెట్టిపోయిన తరువాత మేము వుండవలసిన నిమిత్తము యేమి అని వెంబ
డిగానే వారు తాళ్ళపల్లె ప్రవేశము యిరి. అంతట కొన్ని దినములు కాలక్షేపం
చేస్తూవుండిరి. దేశాయి రా[illegible] కుమాళ్ళు పెద్దవాడు కిష్టన్న రెండోవాడు
రామప్ప. రెడ్లు పాపిరెడ్డి కుమారుడు వెంకటరెడ్డి చన్నారెడ్డి కొమారుడు
ముసలిరెడ్డి నందిరెడ్డి కొమారుడు సిద్దారెడ్డి యీ రెడ్లు ముగ్గురు నగనాలు
యిద్దరు యీ అయిదుగురు నెరవాటి కొప్పుల నిచ్చరగండ్ల దేవాదుల
గద్వాల తాలూకా అయిజా అనే గ్రామంలో వుండగా అవాంత్ర సంధి చేత
అక్కడనుంచి వచ్చి ఆకేవీడు ప్రవేశము యిరి. తాళ్ళపల్లెనుంచి పదరు
అయిదుగురు వచ్చి హోగడ ప్రవేశము యినారు శాలివాహన శకవరుషంబులు

౧౧౦౯ అగు నేటి సర్వజిత్తు నామ సంవత్సరము సూరావసాని రెడ్డి చెన్నకేశవ స్వామి
దేవాలయము గ్రామానకు ఉత్తరము గాను సమీపాన కట్టించి నైవేద్య దీపారాధన ఉ
త్సవాలు నడిపిస్తూ వుండిరి. సిద్దారెడ్డి గ్రామానకు పశ్చిమాన పరకతో సంపిదగం
గమ్మ దేవాలయము కట్టించి నైవేద్య దీపారాధనలు సుళ్ళు భోగాలు నడిపిస్తూ
వుండిరి. గ్రామ మధ్యమందు ఉత్తర భాగాన వినాయకుని దేవాలయము రెడ్లు
నిర్మాణము చేసినది. ఆదినమే గ్రామదేవత పోలేరమ్మ సదరు దేవాలయానకు
సమీపాననే కట్టించినారు. ఆనెగొంది రాజులు ప్రౌఢదేవరాయలవారు ప్రభు
త్వము చేస్తూ వున్నప్పుడు చిక్కవడియలు దివానగిరి చేస్తూ వుండగాను వా
6 రిదగ్గర గోపరాజు రామన్న అనే ప్రధమ శాఖ పేష్కారు వ్యవహారము చేస్తూ కొ
న్ని దినములు జరుగుతూ వుండెను. దేశము లో కంసాల కరిణీకాలు ప్రబలం
గా వుండగాను సదరు గోపరాజు రామన్న చిక్కవడియలు దివాను చేత మాట
తీసుకొని కంసాలు కరిణీకాలు వేకుండా చేసి బ్రాహ్మణులకు ధారాగ్రహీతము
చేసినారు. తనుత ఆసమయము లో అమరవాదికి చిన్న రామప్ప గారికి ఆవేవీ
డు కరిణీకము ధారాగ్రహీతము అయినది. శాలివాహన శకవరుషంబులు
౧౩౫౦ అగునేటి శుక్ల నామ సంవత్సరము ప్రౌఢదేవరాయలుగారి ప్రభు
త్వము అయిన తరువాత ఈశ్వర దేవరాయలు గారు ప్రభుత్వానకు
వచ్చి కొన్ని దినములు ప్రభుత్వము చేసి తరువాత కాలము చేసిరి. నృసిం
హా దేవరాయలు ప్రభుత్వానకు వచ్చి వారు కొనాదినములు ప్రభుత్వం
చేసి కాలం అయిరి. వారికుమారుడు కృష్ణదేవరాయలవారు ప్రభుత్వా
నకు వచ్చి నలభై సంవత్సరాలు ప్రభుత్వము చేసిరి. తదనంతరము వం

అవతారసమాప్తము శాలివాహనశకవరుషంబులు ౧౨౪౭ అగునేటి
తారణనామసంవత్సర జ్యేష్ఠశుద్ధ ౭ ఆదివారమునాడు కాలముచేసిరి.
వారివదినె వరదరాజమ్మ విస్తారము పదార్థం తీసుకొని అత్తవారింట్ల
పోతూవుండగా ఆకవీటుగ్రామానుకు ప్రాగ్భాగమందు అయిదుకోసుల
మీద చెరువు శిథిలమయి పోయివుండగా ఆస్థళము వీరు చూచి చెరువు
కట్టు బాగా వేయించవలెనని అక్కడ నివాసముచేసి వడ్డెవాండ్లను పిలువనం
పించి చెరువు బాగుచేయించి చెరువుకట్టుకు తూర్పుగా కోసుమీద స్తంభప
అనిగ్రామము నిర్మాణముచేసి మిగిలిన పదార్థము తీసుకువచ్చి ఆకవీ
7 టికి పశ్చిమంగా గుండ్లబ్రహ్మేశ్వర మార్గంపో సదరుగ్రామానుకు కోసు
మీద మర్రికుర్వలింగమయ్య అనే దేవుణ్ణి ప్రతిష్ఠచేసి మార్గము సోపా
నాలు కట్టించి యథాస్థానము చేరెను. గుండ్లబ్రహ్మేశ్వరమునుంచి వచ్చేన
దులు ౨. గుండ్లకమ్మ చినగా పల్లెపాటి మెరకు పోగా నెమలిగుండము రంగ
స్వామిదేవాలయము సమీపాననుంచి జమదగ్నిఆశ్రమమైన సురభేశ్వరస్వామి
వారిదేవాలయము సమీపాన చెరువుపో వెళ్లి ఖమ్మము చెరువుపో ప్రవేశ
మయి ఆవలసాగిపోయి యాభైకోసులమీద సముద్రములో మిశ్రమమా
యెను. రెండోనది జంపాలయేరు యెనిమిది కోసులమీద బొల్లుపల్లెగ్రామ
ము సమీపాన వెళ్లి అందిపేటికి వెళ్లి కలపాన్న గండిగుండా ఖమ్మము చెర్వు
పో మిశ్రమమయినది. గ్రామానుకు ఉత్తరంగా సమీపాననే శాసనం వున్నది
శాలివాహనశకవరుషంబులు ౧౪౪౭ అగునేటి క్రోధినామసంవత్సర పు
ష్యశుద్ధ ౧౧ లు శ్రీ వీరసదాశివరాయుల ప్రభుత్వములో సురాం మహా

కొడుకులు పోతయ - తిమ్మాయ - వెంగయ - సర్వాయ. బసవయ్యంగారికి మాన్యం
యిచ్చినది. క్రిష్ణదేవరాయలువారి అల్లుడు రామదేవరాయలుగారుకొన్నిదిన
ములుప్రభుత్వముచేసి కాలముచేసిరి. వారితమ్ములు తిరమలదేవరాయలు
గారు కొన్నాదినములు ప్రభుత్వము చేసికాలముచేసిరి. తరువాత గోలకొండ
తానీషావారి ప్రభుత్వము అయి వారిదగ్గిర సూర్యప్రతాప మాధన్న భానిజీ అ
క్కన్నగారు వ్యవహారముచేస్తూవుండగా సదరుఆకవీటి కరణము వెంకట్రాజు
8 కుమారుడు అనంతప్పవారికుమారుడు రామప్ప గోలకొండకుపోయి దర
బారువో కొన్నిదినములు మెహన్నతుచేసి అంత్యకరణాసంపాయించుకొని
తరువాత గువ్వలచెరువు హద్దుచేసికొని కడపసుబా సర్కారు బిమ్మనం
గోలు పైదిపేద్రిముదరిశికోము కోశాము వగయిరాకు ఫౌజుదారు వ్యవహారము
యిచ్చి అందలంబవాలువరానవము యిచ్చి పంపించిరి. ఈప్రకారము కొన్నిదిన
ములుజరిగినతరువాత ఆకవీడుజాగీరుయిచ్చిరి. అప్పుడు బిమ్మనము
దేశాయి కంబాలపెదరామప్పగారు బిమ్మనము దేశాయి మిరాశీ వ్యవహారం
చేస్తూవుండగా గ్రిద్దలూరుకంబాలవారికి దేశాయికంబాలవారికియిద్దరికి
పరిపడక ఫౌజుదారు ఆకవీటి రామప్పవద్దకివచ్చి వారికివూరుకుసబూత
చేసి గ్రిద్దలూరివారిదగ్గిరవున్నకాగిద పత్రాలు మాకుయిప్పిస్తే మాకున
డచే దేశాయి మిరాశివోనాల్గోభాగము యిస్తామని కాగిద పత్రాలు
వ్రాసి యిచ్చిరిగనుక దేశాయిమిరాశీ నాల్గోహిస్సా ఫౌజుదారుఆక
వీటిరామప్పగారి స్వాధీనముయి ఆరుసంవత్సరాలు అనుభవించినారు
యీవ్యవహారముపోనే గోలకొండనుంచి గడేకార్లపిలువనంపించి

గ్రామానకు పైన గుత్తి వయాలు కోసు॥ ౧గాని గుండ్లకమ్మకు కత్తువ కట్టించి
ఆనీళ్లు యురగడ చిన్న చెరువుకు వచ్చేటట్టుగా కాల్వచేయించిరి గనుక రా
మన్న కత్తువ అని జనప్రార్ధమాయెను. సదరు వ్యవహారములో గ్రామము
ధ్యమందు షాహుదారు ఆకవీటి రామప్ప తమ నగరములో సేఖురుజూపె
ట్టించినాడు. షాహుదారు వ్యవహారములో తాలూకా పాళెగాండ్లు బల
వంతులయి పరాక్రమము కుంపాకి రాక దరగుజూరు చేసుకుంటూ వుండగా బస్వా
1 పురములో జగ్గిమహాదేవప్ప అనే పాళెగాడు అనే ఆయన ప్రభుత్వము
చేస్తూవుండగా తాలూకాలో షరారతు చేయసాగిరి గనుక సదరు షాహు
దారు రామప్పగారు విస్తారము షాహుతో కూడా బస్వాపురం పోయి వారితో
యుద్ధము చేసి వుభయ సైన్యములలో బహుమంది హతమై పోయిన తర్వాత
చిన్నవాండ్లు ఆడవాండ్లతో కూడా సదరు మహాదేవప్ప నాయుడు చిక్కి
గనుక దరోబస్తు ఆడవారితో కూడా హతం చేసిరి. అంతకుపోగా జ
గ్గివారి కోడలు గర్భిణితో వుండి పుట్టినయింటికి కోలుకొండ కపల్లా
లకు పోయివుండగా ఆమె ఒక్కడు మగశిశువును గని మహాదేవప్ప నాయ
డని పేరుపెట్టుకొని పదహారు సంవత్సరాలు జరిగిన వెనుక తిరిగి ఆయన
ప్రభుత్వానకు వచ్చెను. వారి బంధువులు కర్నాలు యీలాకా పాణెం
గోరు కల్లు పాళెగాండ్లు షాహుతో కూడా వుభయత్రులు తర్లి వచ్చి షాహు
దారు రామప్పగారి యిల్లు ముట్టుకొని స్త్రీలతో కూడా హతము చేసిరి.
హతశేషులు వారికుమారుడు కిష్టన్న పినతండ్రి బుచ్చన్న కుమా
రుడు శివరామప్ప యీ యిద్దరిని యింట్లో వున్న దాసి తీసుకు పోయి

వారు సాగి పాష్ప్య పర్యంతరము రహస్యముగా దాచిపెట్టి వారు ఆవల
సాగిపోయిన తరువాత గ్రామము ప్రవేశమయినది. యీ షరారతు సమా
చారము గోలకొండకు పోయిన తరువాత ఇక్కడనుంచి తహ్ వన్నాదకు ప్ర
వహారస్థలు జిల్లాదార్లు జాగీర్దార్లు అప వర్ధనువృత్తి వీరికి దయచేసి
గ్రామము యిహో యధాస్థితిగా వ్యవహారము యిచ్చిరి. తదనంతరము
మయూనా ఉమ్మల్ అబ్దుల అలింఖా సుభాతేదపవారి ప్రభుత్వములో
దాతారం నర్సన్న పంతులవారు యీ గ్రామము వ్యవహారము చేస్తూ శాలి
వాహన శకవరుషంబులు ౧౬౭౪ అగునేటి ప్రమాదీచ నామ సంవత్స
ర జ్యేష్ఠ శుద్ధ ౧౦ లు వనాలు వేయించినవి. గ్రామానకు పశ్చిమాన సమీపా
10 ననే చింతవనం ౧ యిరగుడు చిన్నకల్లు కామన్న సదరు గ్రామానకు పశ్చి
మాననే పరకకోసుమీద చింతవనము ౧. సదరు గ్రామానకు కోసున్నర
మీద వాయువ్య భాగాన బొజ్జన పల్లెకుంటు పోచింతవనము ఒకటి. గ్రా
మానకు దక్షిణ భాగమందు కోసుమీద గుండ[illegible]న్న నాయుడ్లు నమామిడివ
నము ౧. గ్రామానకు ఆగ్నేయమూలను కోసుమీదను గుండకమ్ము అంటున
చింతవనము ౧. యీ ప్రకారము వనాలు వేయించినారు. గ్రామానకు దక్షిణ
భాగమందు కోసుమీదను కరణం ఆకిపాటి కృష్ణన్న గుండకమ్ము అంటున
మామిడివనం వేయించినాడు. సదరు గ్రామానకు దక్షిణాన కోసుమీదను
కరణము ఆకిపాటి శివరామప్ప గుండకమ్ము అంటున మామిడివనం
వేయించినాడు. సదరు గ్రామానకు దక్షిణాననే కోసుమీ[illegible] పోతి
రెడ్డి వెంగన్న మామిడి వనము వేయించినాడు యీ ప్రకారము వనాలు

నిర్మాణమయినవి. వీరభద్రస్వామిదేవాలయము గ్రామస్థులు నిర్మాణం చేసినది శాలివాహన శకవరుషంబులు ౧౬౭౩ అగునేటి అంగీరసనామ సంవత్సరము అంకాళమ్మదేవాలయము గ్రామస్థులు నిర్మాణము చేసినది శాలివాహనశకవరుషంబులు ౧౬౭౩ అగునేటి అంగీరసనామసంవత్సరము సదరు మయానాషాహి ప్రభుత్వమునా కుంబాలకృష్ణరాయుడు ఆకేవీడు గుత్తకు తీసుకొని రామచంద్రప్పకోటు ఖిల్లా శిథిలము అయిపోయివుండగా శాలివాహనశకవరుషంబులు ౧౬౮౧ అగునేటి ప్రమాదినామ సంవత్సర పుష్యశుద్ధ ౧౩లు సదరు ఖిల్లా పెట్టించి ఆదివీటికోట అనే గ్రామము కట్టించినారు. కనుక ఆదివీటికోట అని జనవాడుకమాయెను. సదరు మయానాషాహి ప్రభుత్వమునానే శాలివాహనశకవరుషంబులు ౧౬౯౪ అగునేటి విజయసంవత్సరమునా సూరా వెంగారెడ్డి కరణం ఆకేవీటి సుబ్బన్న వ్యవహారము చేసేటప్పుడు గ్రామమునకు కోసు మీద గుండకమ్మకు కత్తువ కట్టించి కాలువ తవ్వించి సదరు కత్తువకు ప్రా
11 గ్భగముందు కోసు మీద కుంట వేయించి గుండ్లకమ్మకు కత్తువ కట్టించి కాలువ వెంబడి వ్రదకము కుంటవానికి వచ్చేలాగున మిరాసుమును చేసినారు. నూతనసృష్టిగనుక దశబంధం మడి యెర్వరలి కట్టుక్రిందమడియంత సర్కారుకు తేలితే చాతుర్భాగం దశబంధం యిచ్చేటట్టు కరారు వున్నది. బహాదరు వారి ప్రభుత్వము యిచ్చిన వెనుక పురుసాహాబు కడపసుబాకుమ్మరు మయానా వారు యే ప్రకారము దయచేసినారో వారున్ను ఆప్రకారము నడిపించినారు మొగలాయి దర[illegible]

వల్లు, నతరువాత జిల్లిది వాకరనాయుడు పాళెగారు పుల్లలచెరువు దొడ్డి
వీటి చెర్వుకట్టు కొమ్మున ఆకవీడు గుత్తకం[illegible]కున్నప్పుడు రంగమ్మపేట
అనిపేరుపెట్టి గ్రామము కట్టించినారుగనుక రంగమ్మపేట అనిజనసాం
మాయెను. శాలివాహన శక వరుషంబులు ౧౭౦౦. అగునేటి కాళయుక్తి
నామసంవత్సరము పూర్వము తాటిపాటికి పశ్చిమంగాను సుబ్బన్న కట్టినకట్ట
కొమ్మున సదరు జిల్లిది వాకరనాయని గారు అప్పమ్మపేట అని పేరుపెట్టి
గ్రామము కట్టించినారు. శాలివాహన శకవరుషంబులు ౧౭౦౧ అగు
నేటి సిద్ధార్థి నామసంవత్సరము యీ పర్యంతరము గ్రామం కైఫియ్య
తు వ్రాసినది. ఇదిగాక ఆకివీటి గ్రామము వో వృక్షాలు ధాన్యాలు వస్త్రా
లువగైరాలకు తపశీలు సవా వ్రాసినది. సదరు అప్పన్నపేట గ్రామము పు
ల్లలచెరువు పాళెగరు జిల్లిది వాకరనాయుడు సెలవ్విదగాను ఆకవీడు
గ్రామము వొవ్వుండే మిరాశి రెడ్డి సూరా అయ్యపరెడ్డి తనచేతినుంచి ఖర్చు
చేసి గ్రామం కట్టించి అక్కడ భూమి నూతనం[illegible] తవ్వించి రహితులకు కొలు
యిప్పించి యీ గ్రామానుకు అప్పనపేట అని పేరుబెట్టి గ్రామం బస్తీచేసి
సర్కారుమకే ఫాయదతు చేసినాడు. యీ గ్రామం ఆకివీడు [illegible]
కట్టించినది. సదరు పాళెడు కట్టించినది గాదు. ఇదిగాక ధాన్యాలు
వస్త్రాలు వృక్షాలు మొదలైన తపశీలు.

౧ పచ్చజొన్నలు ౧ వరిగెలు ౧ వులవలు ౧ అనుములు ౧ నువ్వులు
౧ ఆరికెలు ౧ రాగులు ౧ పెసలు ౧ ఆముదాలు ౧ ప్రత్తి
౧ కొర్రలు ౧ శనగలు ౧ కందులు ౧ అలసందలు.—

వృక్షాలు	వృక్షాలు	వృక్షాలు	వృక్షాలు
∩ రావిచెట్టు	∩ తాళవృక్షచెట్టు	∩ జి[illegible] మొగి	∩ కొండవెలగచెట్లు
∩ జువ్విచెట్టు	∩ శిలాఫలము	∩ బూరుగచెట్టు	∩ దిరిశెనచెట్లు
∩ వేపచెట్టు	∩ దేవదారు	∩ తాండ్ర	∩ కర్పూరచెట్లు
∩ మేడిచెట్టు	∩ కలియచెట్టు	∩ మద్దిచెట్టు	∩ బిల్వచెట్లు
∩ మర్రిచెట్టు	∩ చిక్కుచెట్టు	∩ నక్కవేగిసె	∩ నరుమనిచెట్లు
∩ మామిడిచెట్టు	∩ జానచెట్టు	∩ నందుగచెట్టు	∩ సంకెసులచెట్లు
∩ నేరేడిచెట్టు	∩ మాదుపచెట్టు	∩ బల్లుగరాం	∩ నెమలిఅడుగు
∩ మారేడు	∩ యిప్పచెట్టు	∩ రుద్రగరాం	∩ కుంకుడుచెట్లు
∩ చింతచెట్టు	∩ జమ్మిచెట్టు	∩ జీడిచెట్టు	∩ రేలచెట్లు
∩ యిరికిచెట్టు	∩ బలుసుచెట్టు	∩ నారచెట్లు	∩ కొండరావిచెట్లు
∩ రేగుచెట్టు	∩ వేపెచెట్టు	∩ పొరవిచెట్లు	∩ గన్నేరుచెట్లు
∩ బెల్లచెట్టు	∩ చేకుచెట్టు	∩ దూదియిప్ప	∩ మల్లెచెట్లు
∩ పుశిరికెచెట్టు	∩ యిసుమద్ది	∩ చంద్రచెట్టు	∩ కొండమల్లె
∩ నిమ్మచెట్టు	∩ తుమికిచెట్టు	∩ కొండమామిడి	∩ రుద్రజడ
∩ దానిమ్మ	∩ మొగిచెట్టు	∩ పుల్లమామిడి	∩ మారేడుమత్రి
∩ దేవగన్నేరు	∩ దేవకాంచనచెట్లు	∩ నల్లపొన్నొత్తచెట్లు	∩ తెల్లపొన్నొత్తచెట్లు

∩ వస్త్రాలు.

∩ తెల్లచీరలు, మారాకులు, పోగులు. ఫ్రాక్స్. పన్నెపురేకులు

∩ ధావతులు, దుప్పతరేకు.—

13 యిసుము యిసుకయిసుము రాళ్లుయీ ప్రాంతేవు. ఇదిగాకకేతరణాలమూలపురు
షులుకిష్టన్న౧ రామప్ప౧యీయిద్దరు ఉన్నతమ్ములు. అందువొకకిష్టన్నపెద్దరామన్న
చిన్నవీరన సంతతికిష్టన్న సంతతివారు జనులు౧౧కరామప్పసంతతిజనులు౫
జుమలాజనులు౧౬కి రామన్నకు నలుగురుపురుషులు దనుతానేసంతతిలయువెనుక
వేదు. యీనలుగురుకరిణీమిరాశీసఖ్యం అనుభవిస్తూవుండిరి. నలుగురువెనిపో
యినవెనుకయీ అర్ధవాస్త్యకిష్టన్నసంతతివీూడోపురుషుడు వెంకటరాజుకు
కలిగెను. వొగడవెంకటరాజుకు అర్ధవాస్త్య... తపఖ్యం అయినరామన్నసంత
తి అర్ధవాస్త్య జుమలాఏకవాస్త్యయీంకిష్టన్నసంతతివెంకట్రాజుదాఖలాయె౹౹
యీవెంకటరాజుకుమారుడు రామప్ప యీయనకుమారుడు వోబళప్ప యీ
యనకొమారుడు వెంకటరాజు. యీయనకుమారుడు అనంతప్ప. ఈఅనంత
ప్పపరియంతరము యేకవాస్తానడుస్తూవచ్చెను. యీఅనంతప్పకుమాళ్లు
యిద్దరు. పెద్దవాడురామన్న చిన్నవాడుబుచ్చన్న వీరిద్దరికి చేరిసఖముహాస్తా
మెర్పడెను. తదనంతరము రామన్నకుమారుడు కిష్టన్న బుచ్చన్నకుమా
రుడు శివరామప్ప వీరుయిద్దరు చేరిసఖం అనుభవిస్తూవుండిరి. కిష్టన్న
కుమాళ్లు వోబళప్ప పెద్దవాడు. చలమప్ప చిన్నవాడు. వీరుయిద్దరు
శివరామప్పకుమాళ్లు పెదవోబళప్ప చిన్నవోబళప్ప సుబ్బన్న రామన్న
క్రిష్ణప్ప జుమలాజనాలు౫ యీ ఐదుగురు సఖం హాస్తా వోబ
ళప్పకుమాళ్లు సుబ్బన్న రామన్న చలమప్పకుమారుడు రాయప్ప
జుమలా ముగ్గురు సఖం అనుభవిస్తున్నారు. పెదవోబళప్పకు
మారుడు నర్సప్ప చినవోబళప్పకుమారు~~...~~లప్ప సుబ్బన్న

తొమారుడు శేషప్ప రామన్న కుమారుడు సుబ్బయ్య క్రిష్ణమ్మ కుమాళ్లు
లేరు. పెండ్లాములు అప్పమ్మ యీం ఐదుగురు సహం మాన్యా అనుభవిస్తున్నారు
సుబ్బన్న కుమారుడు భగవానులు గ్రామములో లేనందున పరతమాన్యా
జప్తు చేసినారు. రామన్న కుమారుడు కొండలరాయుడు. లక్ష్మీనరుసు
4 యిద్దరు పరతమాన్యా అనుభవిస్తున్నా. రాయలకొమారుడు శేషయ్యపా
తికె మాన్యా అనుభవిస్తున్నారు. సదరు సహం మాన్యాదార్లు ఐదుగురు సహం
మాన్యా అనుభవిస్తున్నారు. సన్ ౧౨౨౨ ఫసలీలగాయతు దస్తాలాం యిజారా
మఖ్తా దాఖలయిన తరణాలు. ఆకవీటిలక్ష్మీనరుసు, ఆశేషాచలం
నర్సప్ప కుమారుడు వంకులు భూములాజనులు ౨ యిదిగాక రెడ్లభాగాల
వివరము. పూర్వం సంతతి మూలపురుషుడు పాపిరెడ్డి సంతతివారు మా
నిసన్ ౧౨౨౨ ఫసలీలో ఆకవీడు గ్రామంలో వుండేవారు. ౧ సరారా వెంకట
రెడ్డి ౧ యీయన తమ్ముడు అన్నయ్య భూములా౧ పాతికె మాన్యా మిరాశీ
అనుభవిస్తున్నారు. యీసన్ ౧౨౨౨ ఫసలీలో యిజారా పట్టా కుసదరు
వెంకటరెడ్డి దాఖలు వున్నాడు. సరారా వన్నారెడ్డి మూలపురుషుడు
సంతతివారు మానిసన్ ౧౨౨౨ ఫసలీలో ఆకవీటి గ్రామములో హాజరువుం
డినా. ౧ సరారా పెదవన్నారెడ్డి ౧ చినవెన్నారెడ్డి ౧ నారాయణ ౧ నల
వెన్న. భూములాయీనలుగురు పాతిక మాన్యా రెడ్డిమిరాశీ అనుభవి
స్తూవున్నారు. సన్ ౧౨౨౨ ఫసలీ దస్తాలా యిజారా పట్టా కుసదరు
పెదవన్నారెడ్డి దాఖలు వున్నాడు. సరారా నందిరెడ్డి మూలపురుషుడు
సంతతివారు సన్ ౧౨౨౨ ఫసలీ ఆకవీడు గ్రామములో హాజరు వుండే

వారు. ౧ సూరా అయ్యపరెడ్డి ౧ ఆ లింగం రెడ్డి ౧ నందిరెడ్డి గారిబుచ్చన్న ౧ యర్ర
అయ్యపరెడ్డి కొమారుడు లింగయ ౧ సూరా పెదబుచ్చన్న ౧ సూరారెడ్డి చినబుచ్చన
్నములా ఏడుగురు పాతికె మాన్యం ఇరాశీ అనుభవిస్తూ వున్నారు. సన్ ౧౨౨౨
ఫసలీ దస్తాలా యిజారా పట్టాకు దాఖలాం సదరు సూరా అయ్యపరెడ్డి నిబ్బర
గుడి దేవాదులు మూల పురుషుడు సంతతి వారు సన్ ౧౨౨౨ ఫసలీ హాలత
వీడు గ్రామములో మోజరు వుండేవారు. ౧ నిబ్బరగంటి బాలిరెడ్డి ౧ అమం
చిరెడ్డి ౧ ముద్దురెడ్డి ౧ బుడ్డారెడ్డి ౧ మనవంము, మ్నులా యీ అయిదుగురు
పాతికె మాన్యం రెడ్డి ఇరాశీ అనుభవిస్తూ వుండి వున్నారు. సన్ ౧౨౨౨ ఫ
సలీ దస్తాలాయి జారా పట్టాకు దాఖలు సదరు నిబ్బరగంటి బాలిరెడ్డి
యీప్రకారము పూర్వోత్తరం వుండే రెడ్ల సంతతి వారు శిలశిలాగా మస
రకారు పనిపాలులో జాగ్రత కల్గి రెడ్డి ఇరాశీ అనుభవింపుకొని శాలివా
హనశక వరుషంబులు ౧౭౩౪ అంగీరస నామ సంవత్సరము వ్రాళ్లోని
మోజరు వున్నారు. గ్రామానకు అష్టదిక్కుల వివరము
15 ఇంద్రభాగానకు కోసుమీద తూర్పు కొండ ఆగ్నేయానకు కోసున్నర
మీద తురిమిళ్ళ యమభాగానకు కోసుమీద మాళ్లవీడు. ఖనగాని పల్లె
నైరుతికి పది కోసుల మీద నల్లమల లో పెదయీదుల గొంది వరుణ
భాగాన పన్నెండు కోసుల మీద గుండబ్రహ్మేశ్వరం. ఆవల వ్రారు నుంచి
వాయువ్య భాగాన పండెండు కోసుల మీద నల్లమల లో పెదపోలికేతుంటు
రాళ్ల బైలు కుబేర భాగాన మూడు కోసుల మీద జరిగొండ మీాటు
పాలినేని పల్లె యీశాన్య భాగాన రెండు కోసుల మీద భైరవ, కొండ

మ॥ ఆకవీడు గ్రామము వారి శిలాశాసనాలు సదరు వ్రాయించిన నాలుగు శాసనాలే కాని యెక్కువలు లేవు. తామ్రశాసనాలు లేవు యిదే కైఫీయ్యతు.

యీ ప్రకారము ఆమూలాగ్రంగా వ్రాసిన కైఫీయతు. ఖ్యాతమాహే జులాయి సన్ ౧౮౧౨ యిసవి మ॥ ఆకవీడు సం॥ పుల్లల చెరువు తాలూకా గిద్దలూరు సదరు గ్రామము వెలకాపువారి వ్రాసినది. —:-

మువ్వంజే అక్కపల్లె తాలూకా గిద్దలూరు సదరహీ గ్రామం కైఫీయ్యతు
అగస్టు ౧ తారీఖున - ౧౮౧౨ సం॥

గిద్దలూరు తాలూకా పుల్లల చెరువు సమతు పైకి మువ్వజే అక్కపల్లె గ్రామము కైఫీయ్యతు సన్ ౧౨౨౨ ఫసలీ.

శ్రీశైలపర్వతానకు దక్షిణభాగమందు యిరువైనాలుగు కోసుల మీద నీలాచలమధ్యమందు ఆదిరంగక్షేత్రమయినటువంటి నెమలిగుండము రంగస్వామికి పూర్వము నాలుగు కోసుల మీద సురభేశ్వరము అనే మహాస్థలము కలదు. అక్కడ త్రేతాయుగమందు జమదగ్ని మహామునీశ్వరుడు ఆశ్రమం చేసుకొని తపస్సు చేసుకుంటూ బహుదినములు వుండెను. అక్కడికి కార్తవీర్యార్జునుడు అనే అటువంటి రాజు వేటమార్గము వచ్చి సదరు జమదగ్ని ఆశ్రమానకు వచ్చి మాకు బాలా క్షుత్తు అవుతున్నది. సైన్యానకు మాకు

ష్టి త్తుని వారణా చేయుమని మనవి చేసుకున్నందున వారి మీద కరుణా చేసి
తమ తపః సామర్థ్యము వల్లను కామధేనువు బిడ్డ నందినీ ధేనువు
నందినీ ధేనువు బిడ్డ సురభి. ఆ సురభి వీరు జమదగ్ని ఆధీనముగా
వుండెగనుక ఆ సురభిని పిల్చి సదరు కార్తవీర్యార్జునుని బలానుకేయా
యునకేం వారు వారు కోరిన ప్రకారము అన్నంబెట్టి తృప్తుల జేయుమని శ
ల్వయిచ్చిరి. తదనంతరము వారి శలవు ప్రకారము వచ్చి సైన్యము తో
2 కూడా సదరు కార్తవీర్యార్జునుల వారి మనోభీష్ట ప్రకారము తృప్తి
బొందించెను. సదరు కార్తవీర్యార్జునులు సదరు జమదగ్ని మహాము
నీశ్వరుగారి తపః ప్రభావానకు బాలా ఆశ్చర్యపడినటువంటి వాడై స
దరు సురభిని తీసుకుపోవలెనని ఆశ్చర్యపడిన వాడై సదరు జమదగ్ని
మహామునీశ్వరుగార్ని అక్కడ వున్న సురభిని మాకు శలవు ఇప్పించె
మని అడిగెను. సదరు జమదగ్ని మహాముని మేము తపస్సు చేసుకొ
నేటి వారము. యీ సురభి మా వద్ద వుండవలెను. నీకు ఇవ్వకూడదు
అని చెప్పి. అప్పుడు సదరు కార్తవీర్యార్జునుడు బలవంతం చేత సద
రు సురభిని పట్టుకుపోయే నిమిత్తము కట్టి వేయించబోతే అప్పుడు
సురభి తప్పించుకపోయి జమదగ్ని దగ్గరకు వచ్చి నన్ను యీ దుర్మా
ర్గులు పట్టుకుపోవున్నాని శలవు యిచ్చినారా అని మందలించెను. అందుకు
జమదగ్ని అనిన ప్రత్యుత్తరం. నేను అయితే వారి ఆధీనము చేసినవాణ్ణి
గాను. నీ యిష్టా విహారముగా విహరించుకొమ్మని శలవు యిచ్చినంత
మాటు మీద సురభి విశ్వరూపం చూపి శరీరమందు అనేక సైన్యాన్ని

వుత్పత్తి చేసి సదరు కార్తవీర్యార్జునుని బలాన్ని పరాజితం చేసి సుర
భి బిక్కత పోయెను. తిరిగి కార్తవీర్యార్జునుడు జమదగ్ని మీదికి
సైన్యముతో కూడా వచ్చి ఆయనను సంహారము చేసినందున ఆ జ
మదగ్ని భార్య రేణుక యీ వర్తమానము తన కుమారుడయిన పర
శురామునితో చెప్పితే అప్పుడు పరశురాముడు సదరు కార్తవీర్య
3 ర్జుని వంశం రాజుల అందరిని యిరువయి వక్క మారు నిక్షత్రియం
చేసి ఆ పాప పరిహారార్థం పాపవినాశేశ్వరుడని పేరు పెట్టి సురభే
శ్వరము ప్రాగ్భాగమందు ప్రాకారానికి పోగా దేవళం కట్టించి లింగ
ప్రతిష్ఠ చేసినాడు గాన పాపవినాశనం అని శ్రీశైల పురాణమందు
ప్రసిద్ధమయి శ్రీశైల ప్రదక్షిణము హావృపద్వారమయి జనపా
థము ఆయెను. జమదగ్ని ప్రతిష్ఠ చేసిన లింగము న్ను సదరు సురభి
యుద్ధము చేసిన స్థలము న్ను గనుక సురభేశ్వరమని జనపాత
మాయెను. సదరు పాపవినాశన దేవళానికి పూర్వభాగమందు
గుండికానది తీరమందు అభిషేకనార్థము బంగల్వ కాలను వుం
డెను. అక్కడ యత్రికలు వల్ల విస్తారము వుండెను గనుక బంగల్వ కాల
మని ప్రసిద్ధమాయెను. యీలోఅనె కాలము జరిగెను. యీవల
యుధిష్ఠిర విక్రమార్క శకములు గడిచెను. శాలివాహన శకము
న్ను కొంత కాలము గడిచెను. అటుతరువాత శ్రీ మన్మహామండలేశ్వ
ర ఆదిరాయ విభా విభాసిత ప్రభు రాయరగండ మూరు రాయర గండ
పూర్వపశ్చిమ వుత్తర దక్షిణ సతుస్సముద్రాధీశ్వరుండైనక్షి [illegible]

బుక్కరాయ వడియుల వారి ప్రభుత్వములో వారికి సర్వప్రధానియైన
బుక్కావడియులు వృషయగిరి దుర్గం పాలిస్తూవుండి శ్రీశైలప్రదక్షిణా
ర్థము వచ్చి వృష ద్వారమయినటువంటి తురిమెళ్ల పొలిమేరలో
గా వున్న పాపవినాశేశ్వరుణ్ణి దర్శనము చేసికొని అంగరంగ
వైభవాలకున్ను సదరు బంగళ్ల కాలనుకు దక్షిణా భాగమందు సాం
నిపాన తురిమెళ్ల పొలిమేరలోగా వక కంద్రిక యేర్పరచి కాపుకరణా
లసమ్మతిని వక గ్రామం కట్టించి సదరు గ్రామము బంగళ్ల కాలువ
కు సమీపమందు వున్నదిగనుక బంగలవీడు అనేనామధేయము చే
4 రుపరచి సదరు గ్రామము అష్టభోగ స్వామ్యాలు పాపవినాశేశ్వరుణికి
నైవేద్య దీపారాధనకు అగ్రహారము సమర్పించి పోయినారు. శాలివా
హన శకవర్షంబులు ౧౨౭౮ అగునేటి పరిధావి నామ సంవత్సర శ్రావ
ణ శుద్ధ ౧౫ సోమవారం యిందుకు పాపవినాశేశ్వరస్వామివారి దేవాల
యము దగ్గర దక్షిణా భాగమందు శిలాశాసనము వున్నది. యీప్రకారం
కొంత కాలము గడచిన వెనుక ఆవల గ్రామము బేచరాకు ఆయెను
సదరు బంగళ్ల వీటికి దక్షిణము అరపావు కోసు నిడదలు శ్రీమన్న
హామండ వేశ్వర అచ్యుత దేవ రాయుల వారి ప్రభుత్వములో గ్రామం
కట్టించేటందుకు సదరు అచ్యుతదేవరాయుల వారి దగ్గర పండరికొ
మాంభొట్లు కుమారుడు నాగప్ప అనే ఆయన వ్యవహారానికి వచ్చి
నప్పుడు పరమటకేర్నాలు యీలాంటి కొలునేరవాటినుంచి వచ్చిన
కాపులు భద్రినాగిరెడ్డి కాంబా వింగారెడ్డి అనే నెరవాటి కాపులు అరె,

కాలయుపత్తు తత గ్రామము బలాయింబ వచ్చె తురిమెల్లవాో వేరివుండగా అప్పు
డు సదరు నాగప్పగారు కుంబాల పెదవాోబళపతి దేశాయిగారి మిషాంతరము
వాండ్లను పిలువనంపించి కాలయుబ్బు గ్రామము తట్టింబ గుండ్లపాడు అనేపే
రుపెట్టి సదరు గ్రామము పాపవినాశేశ్వరునికి సమర్పణ చేసిరి. శాలివాహ
నశకవరుషంబులు ౧౮౬౭ అగునేటి శార్వరి సంవత్సర ఆషాఢ శుద్ధ ౧౧లు
సమర్పణ చేసిరి. అక్కడ గుండ్లు విస్తారముగున్నందున గుండ్లపాడు అని
5 జనవాదములు ఆయెను. యీప్రకారము కొన్నిదినములు జరిగిన వెనుక
గ్రామము బేచరాకు ఆయెను. యీవల గోలకొండ నిజాముల్లిఖానుని వారి
ప్రభుత్వము వాోతానీశావారి దగ్గర సర్వాధికారులై యుండగా వారిద
గ్గర దివానగిరి చేసి సర్వప్రతాప మాధవ భానుజీ అక్కన్నగారు యిద్దరు
వ్యవహారము చేస్తూ వుండగా తాటిపాటి అక్కావధానులు యీసుబ్బన్న
శాస్త్రుల్లు వీరు యిద్దరు యినుకొండ శీమనుంచి వచ్చి గోలకొండకు పోయి
అక్కడ సదరు మాధవ భానుజీ అక్కన్నగారి దగ్గర ప్రబలులై వుండి తమ
కు అగ్రహారము కావలెనని మందలించుకుంటే అప్పుడు సదరు తురివెల్లవా
రివేరవాోగా వుండే పాపవినాశేశ్వరునికి అగ్రహారము బలముగుపోయినది
ఆగ్రామము పేరు పునరుద్ధారము చేసుకొని స్వామివారికి నిత్యనైవేద్యది
పారాధనలు నడిపిస్తూ అగ్రహారము అనుభవిస్తూ వుండుమని శలవు యిచ్చి
నందున అదే ప్రకారము వారు యిద్దరు వచ్చి సదరు గుండ్లపాటికి పశ్చిమం
కంభం రాయనికొండకు అర్ధకోసుమేదను డూరుకట్టించి [illegible] ప్రయత్నం
చేసి అప్పుడు తురివెల్లవాో వుండే కుంబాల బాలాపతిగారిని [illegible]

సంకొన్ని సదరు గుండ్లపాటినుంచి పోయిన కాపులు భద్రినాగిరెడ్డి మనుమడు కంచి
రెడ్డి వింగారెడ్డి మనుమడు వెంకటరెడ్డి యీయిద్దరు తురిమెళ్లలో వుండగా పిలు
పించి కౌలు యిచ్చి యిద్దరికి మాన్యము యిచ్చి శాలివాహనశకవరుషంబులు
౧౭౨౪ అగు నేటి దుందుభి సంవత్సర శ్రావణ శుద్ధ ౧౨లు వూరు కట్టించి
తాటిపాడు అనే నామధేయము యేర్పరచి అనుభవిస్తూ వుండిరి. అక్కడ
తాటివనం విస్తారం వున్నందున తాటిపాడు అని జనసాధ్యము ఆయెను. యీ
6 ప్రకారము అనుభవించిన వెనుక కొన్ని దినములకు సదరు సుబ్బన్న శాస్త్రుల్లు అ
వధానులు కాలము చేసిరి. వారికుమారుడు వెంగంభొట్లు అనేవాడు వుండెను.
ఆయనకు సంతానము లేదు. ఆయన భార్య అంకమ్మ అనే ఆమె పెనిమిటి వెంగం
భొట్లు కాలము చేసేటప్పుడు సదరు అంకమ్మ అనే ఆమె [illegible] కటంబాల
రామప్పదేశాయిగారు తురిమెళ్లలో వుండగా అక్కడికి పోయి చెప్పుకొనేగదా
నా పెనిమిటి కాలం చేశాడు. నేను వానితోకూడా సహగమనము చేస్తాను
మాకు పుత్రసంతానము లేదు. మీరు ప్రభువులు గ్రామము కుటుంబామందులు
గదా నా పేరున పెట్టి గ్రామము కట్టించమని మనవి చేసికున్నందున అదే ప్రకారం
కట్టిస్తామని సదరు రామప్పగారు శలవు యిచ్చిరిగనుక అప్పుడు అంకమ్మగా
రు పెనిమిటితో సహా సహగమనము చేసెను. ఆమె వీరపతివ్రత గనుక
అంకమ్మ పేరపాడు అని ప్రసిద్ధమయి వుండెను. అటుతర్వాత సదరు రామ
ప్పదేశాయిగారు సదరు తాటిపాటికి దక్షిణము పావు కోసు పెద గ్రామము
కట్టించేటప్పుడు సదరు తాటిపాటిలో వున్న కాపులు సుబ్బిరెడ్డి కొడుకు
నాగిరెడ్డి వెంకటరెడ్డి కొడుకు చినవింగారెడ్డి యీయిద్దరికి కేవులు యిచ్చి

శాలివాహనశకము ౧౬౯౪ అగునేటి నందన సంవత్సర మాఘ శుద్ధ ౧౦
గ్రామం కట్టించి అక్కం వున్న పెరంపాలు చెప్పిన ప్రకారము అక్కపల్లె అని నా
మధేయము యేర్పరచి గ్రామం బస్తీ చేసినాడు. ఆ తదారభ్య అక్కపల్లె
అని జనప్రాంతము అయినది. అగ్రహారీకులు మృతనష్టము అయినందున
గ్రామము సరకారు వారు జప్తి చేసుక పోయిరి. కనుక రెడ్డి కరణాలు విచా
రించుకుంటూ వుండిరి. యీవల మయానోవారి ప్రభుత్వము అయి కొం
7 తకాలము నడిచెను. ఆ యుత్తరువాత బహాదరు వారి ప్రభుత్వము అయి
వారు ౧౨ సంవత్సరాలు ప్రభుత్వము చేసిరి. యీవల మొగలాయి అమలు
సాధారణ సంవత్సరము లో గ్రామము నాదారి అయి రైతులు గ్రామము
చలాయించి పోయిరి. సదరు మిరాశీదార్లు అయిన కాపు భద్రి నాగిరెడ్డి
మనుమడు వో బళరెడ్డి అనేవాడు గ్రామము లో పాయకారి న పొలము
సాగుబడి చేసుకుంటూ వుండి నిభాయించ లేక పరిధావి సంవత్సరము కరు
వు లో గ్రామము విడిచి ముండ్లపాడు సమతు లో వెంకటాపురము చేరెను
యీవలను సాజాం బత్తిసాహెబుల వారు ఖారతనానుకు వచ్చినప్పుడు
సదరు గ్రామము నాదారి అయినందున పుల్లల చెరువు పాలెగారు జిల్లి దివా
కరనాయుడు గారికి పింగళ సంవత్సరము లో సదరు బత్తిసాహెబుల వారు జ
హాగీరు యిచ్చిరి. అప్పుడు దివాకరనాయుడు గ్రామము బస్తీ చేసుకొనే ని
మిత్తము అనుమాన వాటి లో వున్న పిడతల పాపిరెడ్డిని వొగడ సదరు
గ్రామము మిరాశీదారు భీంబళరెడ్డిని యిద్దరిని పిలువనంపించి కౌలు
యిచ్చి రెడ్డితనము మొకరరు చేసి గ్రామము బస్తీ చేసి వ్యయాదు సంవత్స

రాలు ధారతనం చేసినాడు. యింతవారికుంపిణీ ప్రభుత్వము ఆయెను. వీ
రిదస్తాలాయి జారాకు॥ చాళ్లైలాం ~~వాల~~ కృష్ణారెడ్డి కరణాలు.

భద్రికేంబిరెడ్డి — కరణం కుంబాల రామప్ప గు॥
పిడతల గురవారెడ్డి యమ్మనూరి ఓబన్న

8 ధాన్యాలు పండేవి.

౧ జొన్నలు ౧ వడిగెలు ౧ ముత్తకబారలు
౧ సజ్జలు ౧ రాగులు ౧ ముత్తకరేకులు
౧ ఒరకలు ౧ గోధుమలు ౧ సన్నపరేకులు
౧ కొర్రలు ౧ శనగలు ౧ పాగాలు
౧ ఆముదాలు ౧ ప్రత్తి ౧ శెల్లాలు.
౧ కండులు

వస్త్రాలు

౧ వులవలు ౧ మేలుకమ్మబారలు
౧ పెసలు ౧ చారఖానాబారలు
౧ ఉనుములు ౧ గొరంచు ధోవతులు
౧ అలసందలు ౧ సాయిచజీ ధోవతులు

మంజుకూరు పాలము నీయుమప యిసుక యినుప రాళ్ళు వేస్తే.

దైవస్థానాలు.

౧ సురభేశ్వరమ్మ దేవళం జమదగ్ని ప్రతిష్ఠ
౧ పాపవినాశేశ్వరుని దేవళం పరశురామ ప్రతిష్ఠ

7 శిలాశాసనాలు:— గ్రామానుకు యీశాన్యభాగమందు పాపవినాశేశ్వరుని దేవుని దగ్గర వుండే శిలాశాసనాలు. గ్రామానుకు అష్టదిక్కులు తూర్పు అరకోసు మీదను తురిమెళ్ల పాత మేరను తుమ్మమాను ఆగ్నేయానుకు అరకోసు మీద ప్రాంతం శెట్టిపల్లె దక్షిణం అరకోసు మీద శనగతిమ్మయపల్లె నైఋతి న అరకోసు మీద హాతువాగు పడమట అరకోసు

పిం॥ బొల్లవాడు. వాయువ్యము అరకోసు మీద ఉన్నవల్లెపేట - ఉత్తరము
అరకోసు మీద తర్ప్రగుండ కెమ్మ - యీశాన్యము అరకోసు మీద తురిమెళ్ల
యీప్రకారము ఉన్నపల్లెగ్రామం కైఫీయతు వ్రాయించినది. కాపులు

భద్రి కెంచిరెడ్డినిశాని

పిడతలగుర వారెడ్డినిశాని

కరణాం కుంబాల రామప్ప గు॥

యిమ్మనూరి ఉన్నన్న (వ్రా)లు

సం॥ ౨వ మాహె జులాయి సన్ ౧౨౨౯ ఫసలీ ముప్పంజే ఆకవీడు తాలూకా
గిద్దలూరు సదరు గ్రామము మెకంజీ వారికి వ్రాసిన కైఫీయ్యతు.

తాలూకు గిద్దలూరు పుల్లలచెరువు గ్రామం కైఫీయతు అక్షరాలు
తెనుగు. జూలాయి ౧౮ తారీఖు ౧౮౧౭ సం॥ ఆనందరావు వ్రా.

పుల్లలచెరువు గ్రామము కైఫీయ్యతు అక్షరాలు తెనుగు.

శ్రీశైల పర్వతానకు దక్షిణభాగమందు యిరువైనాలుగు కోసుల
మీదను నల్లమల పర్వతానకు మధ్యమందు గుండ్లబ్రహ్మేశ్వరము
అనే మహాస్థలమందు గౌతమ మహాముని అనే ఋషి తపస్సు చేసికుం
టూవుండగా అక్కడికి పన్నెండు కోసుల మీద శృంగం అనే పర్వతము
మీదను పూర్వభాగమందు మయూరుడనే ఋషి తపస్సు చేసికొం

యిలా వుండెను. యీలాగున బహునాళ్లు జరిగిన తర్వాతను ఒడివి చెంచు
వాడు దంపతీయుక్తముగా నవమాసపూరితమైనటువంటి భార్యతో
కూడా అరణ్యానకు వేటసంచారము పోయి సదరు వ్రాయించిన మయూరా
శ్రమమందు ఆ చిన్నది ఆడశిశువును ప్రసవమాయెను. తరువాతను
ఆశిశువును ఆస్థలమందు వుంచి తమరు దంపతులు యిద్దరు వేటసం
2 చారము పోయిరి. పోయిన తదనంతరము అరణ్యములో వొక వ్యాఘ్రం
వారిని దంపతులను వారిని యిద్దరిని భక్షించి పోయినది. పోయిన తదనం
తరము సదరు మయూరాశ్రమమందు వున్న శిశువు తల్లినిమిత్తము
రోదనము చేస్తూ వుండగా అక్కడ వుండే సదరు వ్రాయించిన మయూ
రుడు అనే ఋషికి ఆ శిశువు మీద చాలా అంతఃకరణ వచ్చి తన ఆశ్రమాన
కు ఆ శిశువును తీసుకొని పోయి ఆ చిన్నదాన్ని సురభిపాలతో కూడా పోషణ
చేసి సాంబారమ్మ అనే నామధేయము వుంచెను సకలవిద్యాపారంగతురా
లిని చేసి ముని కన్యకలతో కూడా వీణా వాద్యాలు నృత్యగీతాలతో కూడా
నటిస్తూ వుండగా నారద మహర్షి భూసంచారము వచ్చి యీ మహత్తు
చూచి వైకుంఠానకు పోయి స్వామివారితో యీవృత్తాంతము చెప్పి నందు
న వైకుంఠవాసులు సదరు మయూరాశ్రమానకు వచ్చి యక్కడ ముని
కన్యకలతో కూడా వుండేటువంటి సాంబారమ్మను చూచి మోహించి
నవారలు తమకు గాంధర్వ వివాహము కావలెనని సదరు సాంబారమ్మ
ను అడిగెను. ఆయమ్మ మాతండ్రి మయూరుడు ఋషి వున్నాడు.
వారి యొక్క ఆజ్ఞ చేసినది కూడదని చెప్పిన తదనంతరము వైకుంఠ వా

3 సులు అక్కడినుంచి సదరు మయూరుడనే ఋషివుండే స్థలానకుపోయి
మీకుమార్తెను తనకుయిచ్చి వివాహము చేయవలసినదని అడిగెను. అడిగిన
తదనంతరము సాక్షాత్తు వైకుంఠవాసులయినది తెలిసి స్వామి! మీయు
ఇష్టము ప్రకారము కన్యకను యిచ్చి వివాహము చేస్తాను. తననామధే
యమును సదరు వ్రాయించిన శ్రీరంగమనే పట్టణానకు ఉత్తరభాగమందు
అరకోసు మీద నివాసము చేసి తననామధేయము శాశ్వతముగా వుండవలె
నని సదరు మయూరుడనే ఋషి ప్రార్థన చేసినందున వైకుంఠవాసులు
సమ్మతించి అదే ప్రకారము నీనామధేయము శాశ్వతముగా నిలిచేటట్లు
చేస్తాను. అని సదరు మయూరుడనే ఋషికి వరమిచ్చెను. యిచ్చిన తద
నంతరము సమస్తమయిన ఋషులతో కూడా ఆస్థలమందు వివాహం
చేసికొని మయూరాశ్రమమందు వైకుంఠవాసులు నివాసము చేసుక
వుండెను. యీప్రకారము కొన్ని దినములు జరిగిన వెనుక సదరు నారదమహా
ముని తిరుగ భూసంచారము వచ్చి సదరు మయూరాశ్రమములో వుండే
వైకుంఠవాసుల మహాత్మ్యము తిరిగి వైకుంఠానకు పోయి యక్కడ
స్వామివారి యొక్క వృత్తాంతము ఆదిలక్ష్మి అయిన అమ్మవారితో చెప్పి
4 నందున అమ్మవారు స్వామివారు వుండే స్థలానకు వచ్చి వైకుంఠవాసులు
సదరు సంచారమ్మతో కూడా వున్నదియగాని మీరు యిక్కడ వుండ
వలసిన కారణమేమని సదరు వైకుంఠవాసులతో వాదించి అక్కడ
నుంచి ఆసమాధానము మీద అక్కడికి పావుకోసు మీద సదరు వ్రాసిన
మయూరాశ్రమానకు దక్షిణభాగమందు లక్ష్మీపుప్పేట అనినామ

ధేయము యేర్పరచుకొని ఆస్థలమందు కొండ జరిన నివాసము చేసుకొని
వుండెను. ఆ తదారభ్య లక్ష్మమ్మపేట అని నామ ధేయము యేర్పడి జనపా
ఖమయినది. సదరు ప్రాయించిన గుండ్లబ్రహ్మేశ్వరానకు పశ్చిమంగా
పెరుగొండ అనే పర్వతమందువుండి ఆ పర్వతానకు చతుర్దిక్కుల నాల్గు
నదులు వుత్పత్తి అయినదు. ఆ నదుల యొక్క వివరము దక్షిణ భాగమందు
వుత్పత్తి అయిన నది స్వర్ణబాహునది అనే నామధేయము యేరుపడి
నలభై కోసుల మీద మల్లినేనిపల్లెం దగ్గర పెన్నతో మిశ్రమమయినది.
పశ్చిమ భాగమందు వుత్పత్తి అయినది పాలేరు అనే నామధేయము
యేర్పడి పదహారు కోసుల మీద నందేల చేతో మిశ్రమము అయినది
ఉత్తర భాగమందు వుత్పత్తి అయిన నది జంపాలయేరు అని నామ
ధేయము యేరుపడి పండెండు కోసుల మీదను కంభంచెరో మిశ్ర
మమయినది. పూర్వభాగమందు గౌతమ మహర్షి శివుణ్ని కూర్చి
5 తపసుచేసి యీశ్వరుణ్ని ప్రత్యక్షము చేసుకొని అక్కడ నివాసము
చేసివున్నందున గుండ్లబ్రహ్మేశ్వరము అని నామధేయము యేరుప
డీవుండగా అక్కడికి యెనిమిది కోసుల మీద దక్షిణ భాగమందు
త్రేతాయుగము లో కార్తవీర్యార్జునులు పరశురాములు యుద్ధము చేసి
బహుమంది ప్రభయసైన్యాలతో హతమయినందున వారికి తృప్తి చెం
దించే నిమిత్తమై పూర్వభాగమందు పదికోసుల మీదను సంరభేశ్వరము
అనే స్థళము లో నివాసము చేసుకొని వుండి జమదగ్ని మహాముని అనే
ఋషి వుండి అక్కడనుంచి పోయి సదరు ప్రాయించిన గుండికొనది గంగను

ప్రార్థన చేసి శుద్ధమయిన స్థలము మీదుగా గంగను వెంబడిపెట్టుకొని వచ్చిన హా
తమయిన వారితప్పే పరశు ఆ పర్వతము మీదనుంచి ఉత్తరముఖముగా గంగ
దూకినందున అక్కడ గొప్పగా గుండము యేరుపడి పూర్వముఖముగా జమదగ్ని
మహాముని వెంబడిపోయి ఆ ఋషి ఆశ్రమము సురక్షేశ్వరము మీదుగాపోయి
యితూరుపు సముద్రములో మిశ్రమమాయెను. ఆ తాగాయతి గుండికా
నది అనే నామధేయము యేర్పడి జనపావనమయినది. సదరుగుండం యేరుపడదని
ప్రారంభిన గుండములో సదరు ఆశ్రమమందువుండే మయూరుడు అనే రుషి
గుండములో గంగ తీసుకొని పోయి ప్రత్యహం అభిషేకము చేస్తూవున్నందున
6 నెమలి గుండ్ల రంగస్వామి అనే నామధేయము యేర్పడి కలియుగంలో జనపావన
మయినది. యింతప్పున కొన్ని దినములు జరుగుతూవుండగా సదరు నెమలి
గుండ్ల రంగస్వామి దేవాలయానికి పూర్వభాగము రెండు కోసుల మీద వారి
బోళ్ల వీటిలో వుండే గుడిమెట్ల రంగప్ప గారి తాలూకు పెద వెంకటపతి అ
నేతడు ఆవుల మేపబోయి సదరు నెమలి గుండ్ల రంగస్వామి యిక్కడి
నుంచి వచ్చి మిరాశి దార్లు అయినటువంటి నందవరములో వున్న శ్రీవత్స సగో
త్రము దేశాయి కులాల వారికి గిదలూరు కులాల వారికి మూల పురుషు
డు రామచంద్రయ్య అనే ఆయనకు కామోళ్ళ వివరము. జ్యేష్ఠుడు అనంతప్ప
రెండో ఆయన వాబళపతి. మూడో ఆయన నరసప్ప యీమువ్వురుకుమా
ళ్లతోకూడా నందవరాన్నుంచి వచ్చి తదనంతరము గిద్దలూరు మిరాశీ పము
ప్పన్నంగా అనుభవిస్తూవుండి వారిలో వారు విభాగాలు అయి మూడు
భాగాలు పంచుకొని ఆ ప్రకారము అనుభవిస్తూవుండి అందులో బాబళ

పతికేశవరావుడు బ్యాలాంపతి అనే ఆయన సిద్దులూరు నుంచి ఆనెగొందికి కృష్ణదేవరా
యులవారి తావునకు పోయి వారిని ఆశ్రయించి వారి అంతరంగ కరణా సంపాయించుకొని
శాలివాహనశకము 1338 వాది విరోను అప్పాజీగారి గుండా సదరు శకము నానే ఖమ్మం
శీమ స్థలకరిణీకం సంపాదించినారు. అటుతరువాత కొన్నిదినములు ఖమ్మంవారి స్థల
కరిణీకము అనుభవిస్తూ వుండగా సదరు కుడిమిలు వాండ్లతాలూకు వెంకటపతి
7 అనేఅతడు దేశాయి పెదబ్యాలాపతిగారి తావునకు ఖమ్మానుకు పోయి విరుఖా
వుండులు వలాని స్థలమందు యీప్రకారము మహాత్మ్యవున్నది. ఆ స్థలము విరు
గొప్పచేసి వుత్సవము నడిపించవలసినదని మనవిచేసికొని వారి సహాయముచే
సుకొని దేవాలయము కట్టించి నిత్యనైవేద్యదీపారాధనలు నడిపిస్తూవుండెను. ఈ
యొప్పున వున్నతదనంతరము పశ్చిమాన్నుంచి దేవుని వుత్సవము చూచే నిమిత్తమై
పరుష రాగలందులకు మార్గం లేకుండా వున్నందున సదరు నెమలిగుండ రంగస్వామికి
పశ్చిమ భాగమందు పండెండు కోసుల మీద బసవాపురము ధారతనము చేసే
జల్లిపేడుగు లింగప్పనాయుడు సదరు రంగస్వామి దేవాలయానుకు దక్షిణాభాగమం
దు రెండు కోసుల మీద అరణ్యము కొట్టించి మార్గము యేరుపరచినందున కొత్త
కనుమ అనే నామధేయము యేరుపడి జనపాత్రమాయెను. ఆ యొప్పున జరుగుతూ
వుండగా శాలిపల్లె గాంభీరుడనే రాజు పశ్చిమాన్నుంచి దేముని దరిశనం నిమిత్తం
వచ్చి యీ స్థలమందు వూరు కట్టవలెనని వుద్దేశించి సదరు నెమలిగుండ రంగస్వామి
కి ఆగ్నేయభాగమందు అరణ్యము కొట్టించి రెండు కోసుల మీద శాలిపల్లె అనే
నామధేయము యేర్పరచి శాలివాహనశకము 13[illegible] లో సదరు కుంబాల
8 పెద బ్యాలాంపతి దేశాయిగారి శలవుప్రకారము పల్లె కట్టించి కుంబ [illegible]

నందున ఆ ప్రకారము కొన్ని దినములు జరిగిన వెనుక కేవలుబూపులు అయిన గ్రా
మము గనుక గ్రామం నిభావృగాక సదరు గ్రామం పాడు అయి పోయెను. పోయిన త
దనంతరము సదరు గ్రామము కట్టించిన గాంభీరుడు కాలము చేసెను. తదనంత
రము కొన్ని దినములు అరణ్యముగా వుండగా పశ్చిమాన కేసోలు యాలాకా
శిరవళ పాదనుపం గురవప్పయిన్లారు కాపులపల్లె పోయేరువ వెంకటా అనే
రైతులు వుండి అక్కడ కాపు కరణాలకు వారికి బిగడాప్ప అయినందిన మునుపటి
పైప్పి మునుల పాటి సముతు పోవుండి కనుమయావల ఆవల వస్తూ పోతూ వుండగా
సదరు కుంబాల పెదజ్వాలాపతిగారి (కుమారుడు) వంశస్థుడు పెదరామప్పగారియు
లాకొ యుట్లం వెంగన్న యాపాలము పాకప్పదారుడు అయి వుండి సదరు ప్రాయించిన
దనువం గురవప్ప యేరువ వెంకటా యుట్లం వెంగన్నకు పరిచితి అయి యామధిశ పాలం
మా భామందుల తా చెప్పకవులు యిప్పిస్తాను. వ్రాయించిండని చెప్పినందున సదరు
దనువం గురవప్ప యేరువ వెంకటా యిద్దరు వచ్చి యామధిశ పాలము చూచుకొని
సమ్మతిపడి సదరు యుట్లం వెంగన్న వెంబడి ఖమ్మానుకు పోయి సదరు కుంబాల,
పెదరామప్ప దేశాయిగారి చేతను సంవత్సరముకి పొన్నులు ౧౪౦. బాప్పున కవులు
ముకరరు చేసికొని పది సంవత్సరాలకు కవులు నామా వ్రాయించుకొని సదరు దనువం
గురవప్ప యేరవ వెంకటా అన్నదమ్ములను పిలిపించుకొని హాలి వుండే శత్తిబురు
జుకు ఆగ్నేయములను భావి తూరుప్పునుంచి పూర్వం జిల్లెళ్ల లక్ష్మంచు అనే
వాడు వాగ్గు ఆవుల మేపుచూ వుండి హావి కొత్త కనుమకు పాయ్య మార్గమున
నైఋతి భాగమందు పలుగురాళ్ల మిట్టను చప్పరె వేసుకొని ఆవుల మంద
తోలుకొని కాపు చేసుకొని వుండి సదరు వ్రాయించిన ఆగ్నేయము వ...

బావి త్రవ్వించి వుండగా ఆ బావి ఆసరా చేసుకొని సదరు దనువంగుర వప్ప యేరువ వెంకటాద్రిగారలు శాలివాహనశకము ౧౭౩౬ లో వూరు కట్టినారు. ఊరికి ఉత్తర భాగమందు కుంటవద్దనో పెద్దపులులు నీళ్లు తాగుతూ వున్నందున పుల్లలచెర్వు అనే నామధేయము యేర్పడి జనపాత్రమాయెను. తదనంతరము పది సంవత్సరాలకు కొల్లి బసిరెడ్డి అనే కాపు మరుమిళనుంచి వచ్చి వుండగా సదరు ప్రాయింటి దనువంగుర వప్ప యేరువ వెంకటాద్రిగారు బసిరెడ్డిని సామీలు చేసుకొని ఆ గ్రామయితి రెడ్డితనము చేస్తూ వున్నారు. యిదిగాక యిక్కడ మిరాశీదార్లు అయిన కుంటాల పెదరామప్ప దేశాయిగారు మహానందీశ్వరుని దర్శనము నిమిత్తము పోయి వుండగా బసువాపురము ధారతనం చేసే జల్లి పెద అంకేప్ప నాయని గారు వారిని భోజనానికి పిలిపించుకొని సన్మానపూర్వకముగా వీరు యిలా కాపాడమంకు బాగా వుండెలెట్లు బాయదని అడిగినందున యింపుల దెరువు వారి స్వాధీనము చేసేటప్పుడు పెదరామప్ప దేశాయిగారు తనకు పుట్టెడు పాలము నిష్కరుషు చేసికొని శాలివాహనశకము ౧౭౩౦ లో వూరు పెంపు చేయమని సదరు జల్లి అంకేప్పనాయని వారి స్వాధీనము చేసిరి. ఆ ప్రకారం కొన్ని దినములు దారతనము చేస్తూ వుండే బసువాపురములో సదరు అంకేప్పనాయణోవారు కాలం చేసెను. ఆయన కొమారుడు అయిన అంకేపనాయని కొమారుడు కామారనాయుడు వచ్చి యిక్కడ కోటు పెట్టించి కొన్ని దినములు ధారతనము చేసి ఆయన బసువాపురము పోయి కాలము చేసెను. ఆయన తమ్ముడు బసువప్పనాయుడు వచ్చి ధారతనము చేస్తూ వుండి యిక్కడనే కాలము చేసెను. ఆయన కుమారుడు భాస్కరనాయుడు దారతనము చేసుకుంటూ వుండి కొన్ని దినములు జరిగిన వెనుక కాలము చేసెను ఆయన తమ్ముడు ప్రభాకరనాయుడు

ధారతనము చేస్తూ వుండగా మేడం సుబ్బయ్య అనే కోమటి శెట్టి వుంటాళ్లనే
సంసారము వుండగా బుర్రశెట్టి అనేవాడు చేరి కోమటి రంగస్వామి విగ్రహాలతో
సుకోని భజాసంబారము చేసుకుంటూ వుండే కాలము జరుపుకుంటూ యీ
గ్రామానుకు వచ్చి సదరు మేడం సుబ్బయ్యతో నేను వృద్ధను అయినందున తిరుగ
లేను. యీస్థళమందు దేవాలయము కట్టించి వుత్సవము చేయించమని అడిగినం
11 దున సమ్మతించి వారి దేవాలయము కట్టించిన తావున పూర్వం ఆంజనేయస్వామి
వుండగా ఆస్థలమందున కాపు కరణాలను ప్రతిష్ఠ చేసి అశ్వర్థ వృక్షం కాడ
సదరు వారు కట్టేటప్పుడు నిలిపి వుండిరి. సదరు ఆంజనేయస్వామి వున్నస్థల
మందునే సదరు మేడం సుబ్బయ్య అనే వర్తకుడు దేవాలయము కట్టించి ఆంజ
నేయస్వామి రంగస్వామి దేవాలయం వొగానే శివాలయము కట్టించి వుత్సవము
చేయించి నిత్యనైవేద్య దీపారాధనలు కాన్ని...ములు నడిపిస్తూ వుండి సదరు
మేడం సుబ్బయ్య బుర్రశెట్టి యిద్దరూ కాలము చేసిరి. ఆయితరువాత నుప్రభు
త్వము చేసే జన్ని ప్రభాకర నాయని వారు దేవునికి యినాము తినిబ్బ యిదిగాక రంగస్వా
మివారికి సాగినామిట్లు ౨౮కి కండ్రేగాయి ౩౨కె ఆంజనేయస్వామివారికి
మిట్లు ౧౦కి కండ్రేగాయి ౧౬కె శివస్వామివారికి సాగినామిట్లు ౧౦కి కండ్రే
గాయి ౧౬కె యీప్రకారము సాగినానగదు యిప్పించి యిదిగాక శుక్రవారము
సేవలు నవరాత్రిళ్లు వుట్లు తిరునాళ వగైరా వుత్సవాలు చేయిస్తూ యీప్రకారం
ముప్పయి ఆరుసంవత్సరాలు ధారతనము చేసి నడిపిస్తూ వుండి వికారిసంవత్స
1 రము నవాబ్ బహాదరు వారి ప్రభుత్వము వొచ్చి తాలూకు జప్తి చేసిరిగనుక
12 సదరు ప్రభాకర నాయని వారు బసువాపురము పోయి వాలుకు నెలలు

అక్కడ వుండగా సరకారు తాలూకు సపరు బేగు అనే తురక సరదారుడు బసు
వాపురము పోయి కప్పులు భరవసాయిబ్బుతో డుకవల్లు తాలూకాలతో కూడా
కిల్లా వారి స్వాధీనము చేసిన తర్వాతను సదరం ప్రభాకర నాయుడు రెండు నెలలు
కుంకాలము చేసెను. అటు తరువాతను ఆయన కుమారుడు భాస్కరనాయుడు
మూడు సంవత్సరాలు ధారతనం చేస్తూ వుండగా సరకారు తాలూకు పీరసా
హెబు అనే సరదారుడు సరకారు సెలవు ప్రకారము తాలూకు తిరిగి జప్తీ చేసిన
తరువాతను గ్రామములో వుండి వంగోలులో కుంపిణీ యిలాకా యెటువమాను బహా
దరు అనే సరదారునికి అర్జీ వ్రాసి వకీలును అంపించినంతలో యెటువమాను బహా
ద్దరు చన్నపట్నానుకు హంజరతులాయము కారేయు దొరగారికి సదరు భాస్క
రనాయనికి వారికి యిప్పిస్తూ వ్రాయించి అర్జీ వ్రాయించి పంపించినందున అక్క
డ ఆరికాటిశాములో బహాదరు వారికి కుంపినీ వారికి లడాయి ప్రసక్తము యి
నందున లాయము కారేయు దొరగారు సదరు భాస్కరనాయని పేరను కౌలుభర
వసానున్నూ తమ యిలాకా వంగోలులో వుండే యెటువమాను బహాదరు సర
దారుడు ఫౌజుబందీతో కుమ్మకు అవుతున్నాడు. కడపను నాస్తానాబందీ
13 చేయమని సదరు యెటువమాను బహాదరుకు షరవసానున్ను భాస్కరనా
యని వారికి కేప్పులు భరవసానున్ను సాదరు అయినందున హుకుం ప్రకారము
రెండువేల ఫౌజు బందీని కట్టి వారాకాపురము దగ్గర బహాదరు వారి ఫౌజు
వుండగా అక్కడికి పోయి లడాయి చేసి బహాదరు వారి ఫౌజును హాతము
చేసి తోసి ఖానాలు వగైరా వడారా తీసుకొని వచ్చి ఖుష్నము చేసిన తర్వా
తను సదరు యెటువమాను బహాదరు సరదారుడు ఫౌజుతో కూడా

వృభయు షాజీలు ఇమ్మనం జిల్లా మీద హల్లా చేసి సదరుజిల్లి భాస్కర నాయుని వారి
ఘుండా కిల్లా మీద ముందుగా నిలిపినందున యెటు మాను బహాదరు సరదారుగారి
వారు అంత్యకరణా చేసి హాజారుకు అర్జీ వ్రాసి పంపించినందున పనం తాలూకా
ఆకవీడు వగైరా గ్రామాలు జహాగీరు సన్నదు తెప్పించియున్నారు. అక్కడినుంచి వృభయ
షాజీలు మిలాకతు అయిబడేపాలు పర్యంతరము పావ్వేర వరకు అక్కడ హు
జూరునుంచి కుంపిణీ వారిని బహాదరు వారిని సలహా అయినది షాజీ తోసుకు
రమ్మని హుకుం వచ్చినందున వృభయుషాజీలతోకూడా పాయి వంగాలు ప్రవేశ
మయిన వెనుక కుంఫిణీ వారు భాస్కరనాయుని వారి మీద అంత్యకరణా చేసి
నెల్లూరి మిట్టలు ౧౦౦ బాప్పున తసాదికు వెలకట్రరు చేసి శోభకృతు సంవత్సరం
14 లగాయతు సాధారణ సంవత్సర పర్యంతరము పది సంవత్సరాలు సదరు వ్రా
యించిన ప్రకారము నడిపిస్తూ వచ్చినారు. అటుతరువాతను సాధారణసం
వత్సరము వా కుంపిణీ వారి షాజీన్ని మొగలాయి షాజీన్ని శ్రీరంగపట్నం
మీదికి పోయును తర్లి పోయి టిప్పుసులతాను దొలతు దుబాయించిన వెనక
జమీందారి తాలూకాలు యెవరివి వారికి స్వాధీనము చేసేటప్పుడు మొగలాయి
షాజీతోకూడా గండికోట వగైరా కిల్లాల మీద సదరు భాస్కరనాయుని వారు
మొహన్నతు చేసినందున కుంపిణీ వారు వొగడ వ్రాసియిచ్చిన స[illegible]దుల
ప్రకారము మొగలాయి వారు వీరి తాలూకాలు మామూలు ప్రకారము
నడిపిస్తూ వచ్చిరి. తదనంతరము సదరు భాస్కర నాయుని వారు నలసం
వత్సరం పరియంతరము ధారతనము చేసి తండ్రిగారు చేసిన స్వామిగారి మా
యినులు వగయిరా మామూలు ప్రకారము నడిపిస్తూ వుండి అంపు'

చేసెను. యీవళ పింగళ సంవత్సరములగాయతు దుర్మతి సంవత్సరము వరకు ఆయన తమ్ముడు దివాకర నాయుడు ప్రభుత్వము చేస్తూ వుండి వూరికి వృత్తారంగాభూమిత వ్వింబి దేవస్థానాలు మెయిమానులు వగైరా మాన్యాలు ప్రకారము నడిపిస్తూ వుండగా యింతలో కుంపిణీ అమలు దుర్మతి సంవత్సరము ఆఖరున వచ్చి తాలూకాలు జప్తి చేసిరి గనుక సదరు దివాకర నాయనికి వారు స్థలాంతరము ఐపోయిరి. దేశాయి వంశస్థులు మాలిపోజరు వుండేది రామప్ప అనే ఆయన రామక్కలో పోజరు వున్నారు. రెడ్లు మొరుప్ప లక్ష్మీపతి పల్లెల బైఠిరెడ్డి యిద్దరు గ్రామంలో పోజరు వున్నారు. దనువంగురవప్ప వంశంవాడు రంగప్ప రయితాంగం చేస్తూ పోజరు వున్నాడు.

ధాన్యాలు:-

౧ జొన్నలు	౧ రాగులు	౧ కందులు	౧ ప్రత్తి
౧ ఆరికెలు	౧ శనగలు	౧ ఉనుములు	౧ అలసందలు
౧ కొర్రలు	౧ వులవలు	౧ నువ్వులు	౧ సజ్జలు.
౧ వరిగెలు	౧ పెసలు	౧ ఆముదాలు	

వృక్షాలు.

౧ రావిచెట్లు	౧ మామిడిచెట్లు	౧ రేగుచెట్లు	౧ దానిమ్మచెట్లు
౧ జువ్విచెట్లు	౧ నేరేడుచెట్లు	౧ వెలగచెట్లు	౧ సీతాఫలము చెట్లు
౧ వేపచెట్లు	౧ [illegible]డుచెట్లు	౧ వుసిరికెచెట్లు	౧ దేవదారుచెట్లు
౧ మేడిచెట్లు	౧ ఈంతచెట్లు	౧ నిమ్మచెట్లు	౧ చిక్కిచెట్లు
౧ మర్రిచెట్లు	౧ యిరికిచెట్లు	౧ దూదినిమ్మచెట్లు	౧ [illegible]

^వేరాడుప్పచెట్లు ^యినుమద్దిచెట్లు ^చాండ్రచెట్లు ^రుద్రగెజ్జుప్పు
^జమ్మిచెట్లు ^యుమ్మితిచెట్లు ^మద్దిచెట్లు ^జొడిచెట్లు
^బలుసుచెట్లు ^మొగ్గిచెట్లు ^తాకెరేణిచెట్లు ^సారచెట్లు
^వేపచెట్లు ^జువ్విగిచెట్లు ^బందగచెట్లు ^వెలిచెట్లు
^వేకంచెట్లు ^బూరగచెట్లు ^బుడ్డగెజ్జుప్ప ^సూదియుప్పచెట్లు
^వండ్రచెట్లు ^కొండమామిడి ^పులుసుమామిడి ^కొండవెలగ
^దిరిశినచెట్లు ^వల్హారిచెట్లు ^బల్లచెట్లు ^బరమామిడిచెట్లు
^నుంకెనులచెట్లు ^నెమలిఅడుగుచెట్లు ^కుంకుడచెట్లు ^రేలచెట్లు
^కొండరావిచెట్లు ^గన్నేరుచెట్లు ^పూలవృక్షాలు:-
^సంపెల్లచెట్లు ^బొండుమల్లె ^రుద్రజడ ^మాచిపత్రి ^దేవగన్నేరు
^దేవకాంచనం ^నల్లదుమ్మి ^తెల్లదుమ్మి

వస్త్రాలు:- ^తెల్లచీరలు ^ధోవతులు ^శాల్వాలు ^పాగాలు
^దోర్వాశల్లాలు ^సన్నపురికేటులు ^ముతకరేకులు:-

—:సేద్యము చేయుడము జనము:-

అడ్వ్యలు దున్నేది. తన్నేరు చెవ్విపాలుకు బాళ్లు అదిపాలుగుయద్దులకట్టి పెద్దగుంటికె తోలేది. దానికె యెరువు తోలేది. వానకురిసినపాడు మేనుగార్రు తోలేది. యెరువు చల్లేది. తిరిగి గుంటికె తోలేది. మళ్లా వానకురిసినపాడుగా త్రుకట్టుకొని విత్తనము వేసేది. వెంబడి బాళ్లు వ్యాడెటుల్లుగా గుంటికె తోలేది మూడోదినము పయిబాలు తోలేది. నెలకు దంతిగుంటికె రెండుమాట్లు తోలేది అటు తర్వాత వానకురిసిన తర్వాతను రెండు మాట్లు దంతిగుంటి

తోలేది పదిహేనుదినములకు గొర్రుతోలేది. వెనకవెంబడి కంతిగుంటకె తో
లేది. యిరుల్లున గరకవేసుగనుక అయితే నాగేటను దుక్కిబాళ్లుపెట్టేది యీ
ప్రకారము చేస్తే నాలుగునెలలకు జొన్నపండును. పండిన వెనుక కోసేది
గూళ్లువేసేది. రెండుదినములకు గూళ్లు తిరుగవేసేది. నెలదినములకు
గూళ్లు కోసేది. కంకులు మండెవేసేది. ఆమండెకంకులు సంక్రమణానికి
కాగా తొక్కించేది. ఆధాన్యము పాతరవేసుకొనేది. ఈప్రకారము పల్లల
పెరువృకయిపియ్య వ్రాసినది. ౧౨ తా॥ జూలాయి సకేగ్రయపని పల్లల
పెరువృ మొలకానముపా వ్రాసినది. ఈపల్లలపెరువృ పాలముపోయినుప యిసుక
వేదు. యినుము రాళ్లువేవృ. ము॥ పల్లలపెరువృ గ్రామానుకు అష్టదిక్కుల
వివరము. తూర్పుకోసుమీద వలుగంటిపల్లె. ఆగ్నేయముకు కోసుమీదగుర్రాల
కొండ దక్షిణము రెండుకోసులమీద ఆవారము. నైఋతిమూలకు కోసున్నర
మీదను యిదుళ్లపాటి పెరువృ. పశ్చిమానుకు ఆరుకోసులమీద పెండ్లికొండుకు
కురవ. వాయువ్యమూలకు కోసుమీద గుండకమ్మ కడపవృత్తరానుకు మనగా
నిపల్లెయీశాన్యమూలకు అక్కపల్లెయివి అష్టదిక్కులు:-

యీగ్రామము పాలము కొ-8లూ-కాసనాలు తాంబ్ర-కాసనాలు వెవృ

లక్ష్మీపతి నిశానిచేసిన సంజ్ఞ   మంచిరెడ్డి నిశానిచేసిన సంజ్ఞ

కరణం కుంబాల రామప్పగుమాస్తా
కామన్నసూరు త్రిష్ణమ్మరాలు.

కేసుబాం రుద్రవరము సమతు తాలూకు క్రిద్దలూరు సరకు

గ్రామము కైఫియ్యతు

1 శ్రీశైల పర్వతానుకు దక్షిణభాగమందు వల.భయి త్రోశాల మీద సునీలా
ద్రి పర్వతము మీదను వేదాచలము గరుడాచలము అనే పర్వతాలు రెండు
వేదాచలము అనే పర్వతము మీదను అహోబిలమనే దివ్యతిరుపతి ప్రకాశము
యినది. ఆ దివ్యతిరుపతియందువుండే దేవత నృసింహస్వామి అని సకలపురా
ణాదులయందున్ను ప్రసిద్ధమయివున్నది. అహోబిలానుకు వుత్తరభాగమందు
గరుడాచలం అనే పర్వతము మీదను లక్ష్మీదేవి దేవాలయము వకే పుష్కరిణీ వున్నది
అహోబిలానుకు ఉత్తరభాగమందు యెజోజనత్రయము మీదను నీలాద్రి పర్వతా
నుకు పశ్చిమభాగము పర్వత సామీప్యమందు మహానంది అనే మహాస్థలం వున్నది

శ్లోకము:— అహోబిలనృసింహస్య । సమంతా ద్యోజనత్రయమ్

గయా ప్రయాగ కాశీభ్యాం సత్యం శతగుణాధికమ్.

అనే నృసింహపురాణమందు అహోబిల మహాత్మ్యమందు చెప్పబడినది. ఇ
టువంటి పుణ్యక్షేత్రానుకు మధ్యమభాగమందు నీలాద్రి పర్వతము మీదను
మల్లెడ మల్లేశ్వరుడనే మహాస్థలము వున్నది. ఆస్థల మహాత్మ్య శ్రీశైలపురా
2 ణమందు చెప్పబడినది. ఆ మహాస్థలమందు ద్వాపరయుగ ప్రభృతి
ఏతత్పర్యంతమున్ను అశ్వద్ధామ అనే మహా.ఋషి తపసు చేసుకో
నితపస్సు చేస్తూ మహాగుహాయందు వున్నాడు. అక్కడ సిద్ధులు పుణ్యా
త్ములైన వారికి యీవేళకు దర్శనము యిస్తూ వున్నారు. ఆ మల్లెడ అనే మహా

స్థలానుకు పశ్చిమభాగము నుంచి క్రోశాదూరమున పర్వతపు సమీపమందు దండ
కారణ్యము వుండెను. ఆదండకారణ్యమందు అన్నచోట ఒకే మహాస్థళానుకు నై
ఋతిభాగాన పంచక్రోశాల మీదను వకతిప్ప వుండగా ఆతిప్పమీంద రెండు
గుండాలు వుదకసమృద్ధి అయినవి వుండెను. ఆగుండాలకు పేరు నృసింహ
గుండము 1 లక్ష్మిగుండము 1 యీప్రకారము ప్రశస్తము అయినది. యీ
గుండాలకు వుదకము శ్రీ అహోబిలానుకు అర్ధక్రోశము మీదను గరుడాచ
లం పర్వతము మీదను శ్రీలక్ష్మీదేవి దేవాలయము వున్నది. యీదేవాల
యానుకు ప్రాగ్భాగాన కోశము మీదను జ్వాలానృసింహస్వామి దేవాలయము
వున్నది. ఆదేవాలయానుకు తూర్పుసమీపాన జ్వాలానృసింహస్వామి దే
వాలయానుకు వుత్తరభాగాన ముఖమండపము వున్నది. ఆముఖమం
డపానకు ప్రాగ్భాగాన సమీపాన కొండమీద అత్యంత పాతాళముగా వుదకము
వుత్పన్నము అయినది. దీనికి జ్వాలాగుండము అని నామధేయము కలిగెను.
యీగుండానకు ఉత్తరభాగమందు అతివున్నతమైన పర్వతము వుండేది
ఆపర్వతము మీదనుంచి గుండాలలోకి వుదకము ప్రవిస్తూ వుంటున్నది. యీ
వుదకము ప్రవించే పర్వతానుకు ప్రాగ్భాగాన క్రోశము మీదను రాతిగుండుపగిలి
ఆరాతిగుండులో నృసింహస్వామి ఉత్పత్తి అయి యీసమాచారము హిరణ్యా
3 క్షుడు అనే రాక్షసుడు అతియున్మత్తుడుగా వుండినందున వాడిని వధంచేసే
నందుకు ఆగుండము నుంచి వుత్పత్తి అయిన నృసింహస్వామి నైఋతిభాగాన
కరుడుమీద అత్యంత పాతాళముగా గుండము వుండినందున ఆగుండము
సమీపాన మయిన ప్రాసిన రాక్షసుడు వుండగా యీనృసింహస్వామి వచ్చి

ఆ రాక్షసుని వధించి వాని పేగులు హారాలుగా వేసుకొని వాని రక్తము పానం
చేసి చేతులు శరీరము అంతా గుండము లోనికి పోయి వుదకము లో కడు
క్కున్నందున ఆ వుదకము రక్తవర్ణమయినది. యీ నృసింహాస్వామి యీ గుండం
సమీపాన నిలిచినందున జ్వాలానృసింహాస్వామి అనే పేరు ప్రశస్తమయినది. ఆ
జ్వాలానృసింహాస్వామి గుండము లో నీళ్లు జనులు చూడడానికి రక్తవర్ణంగా
కనిపిస్తూ వున్నవి. ఆ వుదకము గుండానుంచి బయటకు తెల్లచూడగా
ధావళ్యములుగా వుంటున్నవి. ఆ వుదకము బహుళమధురముగా వుంటున్నవి
ఆ వుదకములో జనులు పాతకం చేసి స్నానము చేసినట్లు అయితే పాపరహి
తులై వుంటున్నారు. యీ వుదకానకు గుండానకు సహా గీర్వాణభాష తో
భవనాశని అని ప్రశస్తము అయినది. భవ అంటే గీర్వాణము లో పాపము
నాశని అంటే పోగొట్టేది. యీ గీర్వాణభాష చేతను భవనాశని అనే పేరు ఆ
నదికి ప్రశస్తం అయినది. భవనాశని ప్రశస్తముగా పశ్చిమభాగాన అర
కోసు మీదను వరాహ గుండము అనే పేరు వున్నది. అక్కడ వరాహనృ
సింహాస్వామి దేవాలయము వున్నది. అక్కడనుంచి పశ్చిమం పావుకోసు
మీదను అహోబిలస్వామి దేవాలయానకు యీశాన్య భాగానకు సమీ
పాన యీ భవనాశని సన్నమయి తగ్గిన వుదకము ప్రవహిస్తూ వుండి
నందున ఆ స్థలానకు పేరు ధారాగుండము అనే ప్రశస్తమాయెను
అక్కడనుంచి పశ్చిమం పావుకోసు మీదను (అహోబిల స్వామి దేవాల
యానకు) వుదకము తగ్గిన అర్థ పతనముగా చూకుతూ వున్నందున
అక్కడ గుండము యేరుపడినందున ఆ గుండము సమీపాన పూర్వాన

4 నుంచి భైరవస్వామి వుండినందున యీగుండానకు తీర్థానుకు సహా భైరవగుం
డం అని పిలుచుకొనెను. ఆ భైరవగుండాన్నుంచి ప్రవహించి భైరవగుండానుకు పశ్చి
మము పావుక్రోసు మేరదను యీ భవనాశని ప్రశస్తముగా ప్రవహించి యిక్కడనుంచి
వాయువ్యోత్తరభాగాన్న అయిదుము పావుక్రోశాల మేరదను గుప్తగామిని అయి
గుట్టగొండి అనే తిప్పకు పశ్చిమ భాగాన సామీప్యమందు రెండు రాళ్ళు తగ్గుగా
వుండినందున యీ గుప్తగామిని అయిన భవనాశని అందులో ప్రవేశమైనం
దున ఆ గుండాలకున్ను సహా ద్వార్వి విప్ప ద్వార్వి గుండాలు అనే ప్రశస్తమాయెను
దినక్రమేణా యీ భవనాశని నదీవుదకేమియు చేతను గుండాలు విస్తారమయి
ఆ గుండాలకు పశ్చిమభాగాన సామీప్యమందు జువ్విచెట్టుక్రింద ఏకశిలా
రూపముగా రాయి వుండినందున అందుకు జనులు పూజచేసి నృసింహులు
అని దైవాన్ని కొలుస్తూ వుండగా యీ నృసింహస్వామికి ద్వార్వి నృసింహస్వామి
అనే నామం ప్రశస్తమాయెను. యీ జువ్విమాని నృసింహస్వామికి ప్రాగ్భాగాన
సమీపాన గుండము వుండినందున యీ గుండానుకు పేరు నృసింహ గుండము అని
ప్రశస్తమాయెను. యీ నృసింహస్వామి గుండానుకు ఉత్తరం అనుకొని రెండో
గుండము వుండినందున ఆ గుండానుకు లక్ష్మీ గుండము అని ప్రశస్త
మాయెను. యీ రెండు గుండాలలో యీ భవనాశని వుదకేమి ప్రశస్తమయి
ద్వార్వి విప్ప నృసింహస్వామి లక్ష్మీ యీ రెండు గుండాలనుంచి యీ భవనా
శని కొంత దూరానకు గుప్తగామిని అయి నిండు వుత్తరము 1 1/2 క్రోశాల మే
రదను కృష్ణాతీరమందు నివృత్తిసంగమం హో మిశ్రమము అయినది. యీ ద్వార్వి
విప్పకు పశ్చిమభాగమందు క్రోశము మేరదను దండకారణ్యము వుండగా

5 శాలివాహన శకము లోను దేశ సంచారము చేసే నిమిత్తము వచ్చివుండే వోరు
గల్లు రాజధాని నుంచి రాజాధిరాజులయినటువంటి వోరుగంటి ప్రతాప
రుద్రుని వారు శ్రీ అహోబల స్వామి దర్శనానకు శ్రీ వింధ్య పోతూ వచ్చి సైన్యంతో
దండకారణ్యమందు దిగినటువంటి స్థలానుకు వచ్చి దిగినస్థలానుకు ప్రా
గ్భాగాన పంచక్రోశము మీదను నీలాద్రి పర్వతము మీదను వుల్లెడ
అనే మహాస్థలము వున్నదని విని ఆవుల్లెడలో వుండే సిద్ధులను అశ్వద్ధామ
అనే ఋషిని ఆవుల్లెడ మల్లేశ్వర స్వామిని దర్శనము చేసుకోవలెనని
మిత్రజనముతో కూడా దర్శనానుకు పోదును అక్కడ ఆ ఋషులున్న అశ్వ
ద్ధామ అనే ఋషిని దర్శనము యిచ్చిన వారు అయి అర్ఘ్యపాద్యాచమనీ
యాదులు తీసుకొని ప్రతాపరుద్రుని వారియందు కరుణా వుంచి నీవు బహు
ప్రసిద్ధి అయినటువంటి మంచి పురుషుడవుగదా! మహానంది అహోబిలం
మధ్యే యాత్ర వచ్చే జనులు నానా శ్రమా పడుతున్నారు. నీవు జనులకు శ్రమ
నివారణగా మధ్యే టట్లుగా నీ నామ నిశ్చయముచేతను రుద్రవరము అనే
గ్రామము నిర్మాణము చేసి మార్గవశాత్తు వచ్చే బైరాగులు అతిథి అభ్యా
గతులు సమస్తమయిన జనులకును అన్నపానాదులు యిచ్చేటట్లుగా
శాశ్వతముగా ధర్మం నిర్మాణము చేయుమని అక్కడ వుండే పురుషులు
అశ్వద్ధామ అనే ఋషి వారు సహా ఆజ్ఞ యిచ్చిరి గనుక ఆజ్ఞ శిరసావహించి
అదే ప్రకారము నిర్మాణము చేస్తానని దిగిన దండకారణ్యము ద
గ్గరకు వచ్చి జ్యేష్ఠ శుద్ధ 11 లు శ్రీమన్న మహారాజాధిరాజ పరమేశ్వర
వోరుగంటి ప్రతాపరుద్రుని వారు అహోబిలానుకు వాయువ్యభాగమున

[illegible]రు క్షేత్రాలు మీదను తన పేరను వ్రాసి కట్టించిన వెనన్ని తలలు మేసే అడవి
౬ నరికించి రుద్రవరము అనే గ్రామము కట్టించి పొలిమేరలు తూర్పు పరముల
ప్రత్తర దక్షిణాం చతుర్దిక్కుల నిర్ణయము చేసిన చతుస్సీమలు లోనయిన
పొలము వివరంకి వివరము — కొండలకు పోయినది యెర్రవలకు ఉత్తర
పడమటకు ౫౧ మూడు తల్లి నేలలకు ౫౧ గయేను గుర్రాకి తప్పకు ౫౦౪౦
దార్ప్యల కొండ పాలి మేర[illegible] పడమటకు ౫౦౪౭ యెర్ర బండల పాయకు
[illegible]౦ యేటి పాయకు ౫౯ వృభయం ౫౭౪౦ గ్రామ క్షేత్రాలకు రుద్రవరా
నికి [illegible]౧౪ శ్రీరంగ పట్నకు ౬౩ వృభయము ౫౧౪౩ వనాంతరాలకు
భోగాలింగ ప్పూజాంతవనమునకు ౫౯౧౦ ఆనాగమ్మురెగడి ఖండలకు ౯ బసు
వప్పనాయని వేనం ప్రాతిభుంజున ౫౦౧౦ రాజు బండలకు ౫౦౪౦ చిన్న
కారు వృలవనానకు ౫౦౧౦ పోలు మూమిళ్ళ వనానకు ౬౧ బొప్పలు మిట్టకు
౬౨ పెదచెరువు ప్రాంతమ్ముననీళ్ళ పడే క్షేత్రానికి ౬౭ వృభయము ౫౧౪౯ ఆది మాల్గాలకు
చెరో బాలము క్షేత్రానకు ౫౦౧౩ ముత్యాల క్షేత్రానకు ౫౦౧౩ లింగంభట్ల క్షేత్రానకు ౫౦౧౦
పాతాప్పురం [illegible] క్షేత్రానకు ౬౪ మూలపల్లి క్షేత్రానకు ౬౭ శిరుమల్ల క్షేత్రానకు ౬౨
వృభయము ౫౧౧౪ వాగులకు దార్ల్య తోలవనకు దేవాలు ౫౦౧౨ చెరువులకు పెద
చెరువుకు ౫౧ రాజు చెరువుకు ౫౧౧౦ ముఖ్య తివ్వలకు యుంటుకు ౬౭ బండల చెరు
వుకు ౫౦౧౦ వృభయము ౫౯౪౦ మొత్తం ౫౧౧౭౬౪ గానుకలిని పొలము ౩౪౪
౧౩ వివరము చెలి పొలము ౫౯౭౪౧ వరిమడి ఇవ్వ కట్టు ౬౧ మెంటులు ౧౦౦
రెక్కసు చెన్ను ౫౯కి పుడిమరం యుండు కొను వివరము గ్రామానికు అయ్యగారెద్దను
నిర్ణయము చేసినది కరణాలు రంగనాథరాజు గారి వయ్య పాలిమేర ప్రవేశం

సాగిరెడ్డిగారి వారసుడు పూర్తి ముద్ది చెందుభట్లుగారి సంబంధం తెలప
వాపినరసయ్యగారు తంబళ సిద్దయ్యగారు వడ్లమూడి వెంగాబత్తుడుగారు కమ్మర తిమ్మా
బత్తుడుగారు రంగసాంపూసల నయినాలుగారు కమ్మర పోలిశెట్టిగారు అనకవి వింగడు
7 తెలగ గురవయ్యగారు బాకలి వీరుపలయ్యగారు మంగలి గురవయ్యగారు చెప్పిమాలలు
బయిరి వెంగడు మాలముక్కల గురవడు దేగల తిమ్మడు వృభయం జనులు 3 మందికి
ఉకెర్ల నాగడుగారు చిరవాల వెంకటిగాడుగారు వృభయం జనులు 3 యూరు ప్రకారము
ఓరుగంటి ప్రతాపరుద్రుని వారు గ్రామమునకు ఆయగాండ్ల నిర్ణయము చేసినారు
అని చిన్నమరాజు కోనయ్య వ్రాసిన ఆయకట్టు దేవాదాయము శ్రీఅహోబిల
స్వామికి వృత్తి పాపరప్ప మడిమ 3 శ్రీ చెన్నకేశవ స్వామి పెరుమాళ్లకు సంబంధికల
ప పాపినరసయ పౌత్రుడయిన వెంకటపతి పౌత్రుడయిన వెంకటపతి పుత్రుడైన
తిమ్మయకు పెరుమాళ్ళ మర్రి చేను 2010 వాసాపురము పొలిమేరను తుమ్మ చేను 2
మాటనేని పల్లె త్రోవను 6౨ వృభయము 20110 మడి భూమి దిండ్ల మడేమం 0110
ప్రతాపరుద్రేశ్వరునికి తంబళ సిద్దయ్యకు రేగడి చేను 6౨ చెంట చేను 6౨ వా
సాపురం పొలిమేరను తాటిమాని చేను 6౨ యూరు పొలిమేరను తుమ్మ చేను 2013
వృభయం 20118 మడి స్థలాలు 33 మత్తి వృభయము చేను 2౧ 68 మడి మొత్తం
బ్రహ్మదాయం హౌరా వారసులు పూర్తి ముద్ది చెందుభట్లు ఆసర్వభాట్ల
గారికి తాటిమాని చేను 6౨ లింగం దిన్నె త్రోవను నల్లగుంట చేను 6౨ రాయ
బాండల రోతువ 6౨ వాసాపురం పొలిమేరను తూర్పు 63 వృభయము
2018 మడి వాప్ప మర్రి దగ్గర మం10 భట్లు వృత్తులు పల్నాటి లింగరాజుగారి
రాగుల వరము త్రోవను సంత మాని చేను 2017 మడి షాపుర మర్రి దగ్గర

వం౦౧౦ అత్తిరాజు పాలయుతు లింగం దిన్నె త్రోవను చేను ఖం౦౧౦ మద పూరిమూ
డర మం౦౧౧౦ పాసా పురవు నరసంభాట్లకు నాగులవరవు త్రోవను తంప్పుచేను
ఖ౦౧౦ మడి వరాలు మడిమ ౦౧౧౦ ఆసర్వాభట్లకు కోనప్ప కుంటు చేను ౬౨ మడినల్ల
గుంటు త్రోవను వం౦౧౦ వృభయుంచేను ఖ ౧౧౨ మడి క౧౧౦ దేశాయీలకు తాము
లుసు వెంకటపతికి అహోబిలం త్రోవను ఖం౦౧౦ మదిరాజు చెరువుతూరావు
అంటున వం౦౧౧౦ ఆగులూరి కెంబరాజుగారికి పెరు మాళ్ళమిత్రికి తూర్పుచేను
8 ఖం౦౧౧ మడి పెదచెరువ్వక్రింద తువ్వ మడి వం౦ ౧౧౦ వృభయుంచేను ఖం౦౧౧౧ మడి
కి౧ కరణీకం మాన్యాలు అన్నమరాజు కోనయగారికి రావులచేను ఖం౦౧౧
పెదశేగడి చేను ఖం౦౧౧ నడిమిశేగడి చేను ౬౨ పబ్బారు మానిచేను ౬౪ నాగులవ
రవు త్రోవను ఖంత మానిచేను ఖం౦౧౧ మాంటనేని పవై పానిమేరను పానికి
పానిమేర
మానికుంటు చేను ఖం౦౧౪ బర్కచేను ఖం౦౧౪ మాంటనేని పల్లెకు తూర్పు ౬౪ తాలు
తాళ్ళచేను ఖం౦౧౩ ప్రాంతి ముందర చెఱవను ౬౪ కాలువ దగ్గర ౬౨ జువ్వలమిట్ట
౬౪ గణాధిపతి చేప మానిచేను ౬౪ పెరుమాళ్ళమిత్రిచేను ౬౨ నాగులవరవు
త్రోవకుపరముటు ౬౨ అహోబిలం త్రోవకుపరముటు ౬౨ నల్లగుంటు చేను ఖం౦౧౦
దూలం పాని చెరువ్వకావున్న ౬౧ వరిమళ్ళ అంటున తువ్వచేను ౬౨ వృభయుం
ఖ౪౬౨ మడి గంగరాజు షారి మడి అంటున కి౧ ౬ ≡ విసనకర్ర మడి కి౦౧-
షాతురాజు మడి కం౦౧౦ రాజు చెరువ్వక్రింద వం౦౧౧౦ పాకె మడిపం ౦౧౧౦
తొలు మడి మం౦౧౧౦ శ్రీరంగరాయుల మళ్ళ దగ్గెర వం౦౧౧౦ మొదటి మడిమం
౧౧ ÷ దీనికి వృత్తరవు ౬౬ ≡ వృభయుం మడి కి౨ తాలు ప్రాంతి అంటున
౬౧ పానిమేర, కాపు కేమతం నాగిరెడ్డి మాన్యం లింగం దిన్నె త్రోవమశేగడి

చేను ఖం౦౧౦ మడి అత్తిరాజుగారి మడికి పుత్తరము ఖం౦౧౨ ముల్కలవల్లున్న
గారికి కుట్టు మాన్యం నాగులవరము త్రోవను ౬౪ మడి కట్టు పో ఖం౦౧౦ బొల్లి
సంపప్పనాయునికి మాన్యం నాగులవరము త్రోవకు పడమట ఖం౦౧౩ ప్రారి
ముందరి పొలము ౬౨ ప్రభయము చేను ఖం౦౧౦ మరి మాలపల్లె త్రోవను
ఖం౦౧౦ పుల్లగూరలవల్లున్నగారి మాన్యం వెంగళుల పొలము ఖం౦౧౦ నాగుల
వరము త్రోవను రేగడి చేను ఖం౦౧౦ ప్రభయం ఖం౦౧౦ మరి జల్లిపారి మడి అందున
ఖం౦౧౦ పుప్పరపాండ్లు మెన్నెబోయిన గురప౧ అందు కూరి వెంగయగారు
9 జనుబ్బ౨తి నాగులవరము త్రోవకు పడమట ౬౪ దూలంపారి వరుప్రోను
౬౪ యర్ర చేను ౬౪ పాసాపురం పారి పేరంతువ్వ చేను ఖం౦౧౧ ప్రభయం ఖ
౦౧౩ మడి రాజు ఖరు పుత్రిందను కొ౧ మాలపల్లె త్రోవను ఖం౦౧౦ సాయి
మామిళ్లకుదత్తిణావము ఖం౦౧౦ ప్రభయము కొ౨ జొన్న పాత్ర వెంగరాజు కు
వెన్నపల్లె పారి మేరను రావి మాని చేను ౬౨ వెంగం దిన్నె త్రోవను ౬౪ తువ్వ
చేను ౬౨ ప్రభయం చేను ఖం౦౧౩ మడి స్థలాయి ౩ కి కొ౧౦ అహోబలం కాయి
గాని బసు పాపయ్యనికి కోనప్ప కుట్టు చేను ఖం౦౧౦ వడ్లమిట్ట వెంగాబత్తునికి
పొలి చేను ఖం౦౧౧ మూలరేగడి చేను ౬౨ తాటి మాని చేను ౬౨ పాసాపు
రము పారి మేరను తువ్వ చేను అల్లిపాగున ౬౨ రాయబండల పాతు
వ ౬౪ ప్రభయము ఖం౦౧౧ మడి గణేశుని మడి ఖం౦౧౦ పెద్ద మడి ఖం౦౧౦
ప్రభయం ౦౧౦ తాటి ప్రారి అందున ౬౦౧౦ కేమ్మరలవల్లున్న బత్తుడు
బాపన్నలాంటి వెంగయగారు జనుబ్బ౨తి పొలు చేను ఖం౦౧౧ తాటి మాని
చేను ౬౨ మూలరేగడి చేను ౬౨ అహోబలం త్రోవను ౬౨ రాజు బండల పాతు

వ్య తేను ౬౮ వృభయమవు ఖం౦౹౹౧ మడి గణేశుని మడి ము౦౹౦ పెద్దమడి
మం౦౪౦ వృభయుం మం౦౹౹౦ తాలు వ్యారి అంచున ౬౦౹౦ ఉగసాల వ్రాసల
నయుసాలకు మాన్యం నాగులవరము త్రోవకు పడమట రేగడి చేను ౬౮
మూలనేని పల్లె త్రోవను మర్రి మాని చేను ౬౨ వృభయుం చేను ఖం౦౹౧ మడి చెర
రాల మడికి తూర్పు ముం౪౦ కుమ్మర పోలు శెట్టి మాన్యం చెరగాల చేని
కి తూర్పు రేగడి ౬౨ బౌలు చేను ౬౨ వృభయుం చేను ౬౮ మూలనేని పల్లె త్రో
వను మర్రి మాని మాడి మం౦౹౦ ఉనకెల లింగయకు మాన్యం తిమ్మనకుంట
దగ్గర తుమ్మ చేను ఖం౦౹౦ తాటి మాని చేను ౬౩ వృభయుమవు చేను ఖం౹౩ పాత
మడి మం౦౹౦ బొంతల మలసలయకు మాన్యం పెరుమాళ్ల మర్రి దగ్గర ౬౧ వడ్ల
వాని చేనికి తూర్పు బౌలు చేను ౬౧ యూ చేనికి పడమట తుమ్మ చేను ౬౮
10 వృభయుం చేను ఖం౦౹౧ మడి మాదిగ వాని మడి అంచున మం౦౹౦ మంగల
గురవయ్యకు మాన్యము తిమ్మక మర్రి చేను ఖం౦౹౦ వ్యారి తూర్పు తుమ్మ
చేను ౬౧ బొంతల దగ్గర గర్ల ౬౧ ఉప్పోబలం త్రోవను రేగడి చేను ౬౨ వృ
భయుం చేను ఖం౦౹౮ మడి ఉనకెల వాని మడి అంచున మం౦౹౦ తలారి గుర
వయ వ్యారి తూర్పు మెట్టు ౬౧ వెలాండల చేను ౬౩ మంగలి వాని చేనికి తూ
ర్పు ౬౨ వెంగ పల్లె పాలి మేరను ఉప్పోబలం త్రోవను ఖం౦౹౧ వృభయుం చేను
ఖం౦౹౹౧ మడి మూలనేని పల్లె త్రోవను మం౦౪౦ చెట్టి మాలలకు శైలి వెంగడు మా
మిళ్ల గురవడు దేగల తిమ్మడు జనులు ౩ కి మాన్యాలు వ్యారి మలుం దర ౬౦౪౦
యూదుల చెరువు పాను ౬౨ తుమ్మ చేను ౬౨ వృభయుం చేను ౬౮౪౦ మడి పెద
చెరువు త్రి దను తుమ్మ మడి మం౦౪౦ తాలు యిండ్ల అంచున ౬౦౪౦ మాదిగలు

కైక్కి నాగజంబీర వారు తిరిగి నాడు మనుష్యుల తిరగండ్వెత్రోవ నపెరు
మూళ్ళ మర్రి దగ్గర రెగడి చేను ఖాలు చేను ౬౧ పుట్ల మందర మిరప్ల
కొండ త్రోవ ౬౧ పుట్లభూము ౫౦౧౧ మడి మాలవని పల్లెత్రోవ పుష్పర
పాఠమడికి దక్షిణం వీటబాతవి వారి మడి ఆంకున వీటి భూము మడి
సీంగ౦ తాలు ఖండ్ల దగ్గర పుట్ల భూము చేను ౫౧౧౩౧౦ తాలు ౯౦
డిభూము ౫౧౭౪ గుళ్లుమడి క్రిందిగా కనికట్టి చేని పొలంచేనుకు
౧౧౬౩౧౦ వరిమడిక్ ఉక్కల్ మాన్ ప్రకారము గ్రామానుకు ఆయితెల్ల నిర్ణ
యించేసి ఆయకట్టు మునిసిద్ధం చేసి ఆది ఆంతా కొట్టంబి సర్వమాన్యాలు వగైరా
ఆయిన రాజిరామేశ్వరము పొంన్యలు ఓనంటి బయలు రాగి జయరాము దాసు
ఆదే బయలు రాగికి మళ్ళీ పొన్యకై రాగులకు ఆరు త్రుల వగైరా పొన్య జను
లకు సిదా యిమ్మను శుభములు నా అనుభవించు కామ్మని నిశ్చయించి అప్పటి
సాధన్యాలు తో కూడా జివారి యిమ్మనడిపించిన వారు ఆయిరి. ఇట్లా అ
నుభవిస్తున్నా గ్రామం వృద్ధి కరము చేస్తూ వుండెను. యిట్లా వుండగా
11 తిరాత కే భూయిష్ట శ్రీ బైరాగికి గ్రామము నడుప నియ్యక శానా బడి చా
తూరప్పే ఆ బయలు రాగి ఆ పోఖన చేసి మనకు సాధ్యము కాదు అని యూరు
ద్రవరాలు వకు కర్ర శాల మీదను వారు వ్యాపారాన సందేలు ఆదే పల్లంవుండెను
రాజులు పెద శ్రీరంగ రాజు రాజ్యం చేస్తూ వుండగా వారి దగ్గరకు బయ
రాగి పోయి మాకు రుద్రవరం అనే గ్రామము పూర్వము ధర్మ వారు
జవారి యిమ్మనడిపించిరి. ఆ గ్రామం తిరాత కులు కానా పేద చేసి మాకు
నడప నియ్యరు మీరు ఖేదవలు చేసుకొని మా గ్రామం పరిపాలించి

మాంశిష్య పరంపరలు వస్తూవున్నారు. యింకా వన్నె భయిరాగులకున్ను శిష్యా
నడిపించి యీ ధర్మము శాశ్వతముగా పరిపాలన చేయుమని చెప్పుకొన్నవాక్తి
ఆ రాజులు వీరి మాటవిని వారు వచ్చి యీ గ్రామము మంచి బాగా వున్నది మీరు
చెప్పిన ప్రకారము ధర్మము నడిపిస్తున్నామని నిశ్చయించిరి. ఆ మీదట యీస్థ
లములో చెరువులు వేయించవలెనని పెదశ్రీరంగరాజు గ్రామానకు వుత్తరము
గా వక చెరువు వేయించెను. ఆ చెరువుకు పేరు పెదరాజ చెరువని ప్రసిద్ధమా
యెను. తరువాత ఆయన తమ్ముడైనటువంటి చినశ్రీరంగరాజు తన పేర
వకచెర్వు వేయించవలెనని యీ పెదరాజచెరువుకు వాయువ్యభాగమందు
చినరాజుచెర్వు అని వకచెరువు వేయించెను. ఇటు తరువాత తమయిద్దరి
పేరను వక పూరు వుండవలెనని తలచి యీ గ్రామానకు పశ్చిమభాగమం
దు అర్ధక్రోశం మీదను శ్రీరంగరాజులపల్లె అనే పేరు పెట్టి వక పూరు నిర్మాణం
చేసిరి. ఆ రాజులు సకలధర్మాలు పరిపాలన చేస్తూ గ్రామం వృద్ధిచేస్తున్నూ భ
యిరాగుల వగయిరాలకు శిధాయిస్తున్న గ్రామంలో వుండే భయిరాగిశిష్యప
రంపరలు జయరామ భయిరాగి చెప్పిన ప్రకారము నడిపిస్తూవుండిరి. ఇట్లా
కొన్నాళ్లు నందెలరాయలు నడిపిస్తూవుండిరి. కొన్నికాలాలు జరిగిన మీదట
ఆనందెలరాజులు పారిశతంనివినందున విద్యానగరపట్నానికి
12 వాండ్ల హాను ముప్పనాయని గారికి నందెల మొదలైన సీమ జహాగీరు
అయినందున యీ హాండ్ల హాను ముప్పనాయుడు తన జహాగీరు అయిన
నందెలగ్రామానకు చేరి తన వ్యవహారము విచారించుకుంటూ వుండి
శాలివాహన శక వరుషంబులు ౧౪౭౩ అగునేటి ప్రజోత్పత్తినామసంవ

త్సరముందు నందేలకు ఆగ్నేయ భాగాన యెనిమిది కోసుల మీదను రుద్రవరము
గ్రామానకు యీ హాండే హానుమప్పనాయని వల్ల వృద్ధి పడి రుద్రవరము
గ్రామము స్వాధీనమాయెను. యీ హానుమప్పనాయని వంశస్థులు మొద
లయిన వారు కొన్ని దినములు అనుభవించుచు వుండిరి. తదనంతరము యీ
హాండే వారి ప్రభుత్వము పోయి రుద్రవరము గ్రామానకు వాయువ్య భాగాన
అర్ధక్రోశము మీదను పెరువ్వకు పశ్చిమ భాగము తట్టు త్రిందబుత్కలపూడి
కొండయ్య అనే కాపు తన పేరు పెట్టి కొత్తయపల్లె అనే గ్రామము కట్టించెను. తద
నంతరము యీ మన్వంతరము పోయినే గ్రామానకు వాయువ్య భాగాన పెద్దబావి
౧. గ్రామము మధ్యమందు నాలుగు బురుజులు మంటి కోట కట్టించిరి.
యిదిగాక నంపోగడ ప్రతాపరుద్రుని వారి శతం పోయిన్న పొలాని కనాన్ని
యీ హాండే దేశప్పనాయని వారు కమ్మాలు యీ లాంకా గ్రామాదులకే
జాస్తి పొలము వెళ్ళ తీసుక వచ్చినది. ఖ౧౦కి విపరము సాగుల వరం పొలం
ఖ౧౦ వింగం దిన్నె పొలం ఖ౧౦ యీ వింగం దిన్నె పో బండ పొలం వేప కొమ్మ
దిన్నె కు ప్రతిసాధనం వెంగన పల్లె పొలము ఖ౧౦ శి.రువళ్ళ నావుకో పాసా
పురము పొలము ఖ౧౧౦ ఉభయం ఖ౧౦ యీ ప్రకారము జాస్తి చేసుక అ
నుభవిస్తూ కొన్ని దినములు జరుగుతూ వుండగా యీ గ్రామానకు నైఋతి
భాగము ౧౧ క్రోశాల మీదను మేసం అనే గ్రామం చలుచల్లుల యిమ్మడి నార
సింహారెడ్డి జమీదారు గారు ప్రభుత్వము చేస్తూ వుండిరి. ఆయి యిమ్మడి
నారసింహారెడ్డి గారికి రుద్రవరము గ్రామము జాగీరు ఆయెను.
శాలివాహనశకవరుషంబులు ౧౫౬౩ శకమందు యిమ్మడి నారసిం

పారెడ్డిగారి మన్వంతరములో యీగ్రామమునకు ఉత్తరం గ్రామం అనుకొని నూ
13 తనముగా చెన్నకేశవస్వామి దేవాలయము కట్టించి ప్రతిష్ఠ చేసినారు. యీ దేవాల
యమునకు యీశాన్యభాగాన ప్రాకారము ఆనుకొని ఆంజనేయస్వామి దేవాలయము
కట్టించి ప్రతిష్ఠ చేసిరి. కొలగడ హాండేవారి ప్రభుత్వములో తర్వాత ఇవి జీర్ణ
మయివుండగా ఉచితమ్మంచి విస్తరించి జీర్ణోద్ధరణ చేసినారు. యీ ప్రకారము
నారసింహారెడ్డి బసివి దొరగారు ౨౮ సంవత్సరాలు రుద్రవరము గ్రామము పాలిం
చుకుంటూ వుండి నాసంకో కాలమాయెను. యీయన కుమారుడు రఘుమిల్లి
నారసింహారెడ్డిగారు ౧౨ సంవత్సరాలు రుద్రవరంగ్రామమును పాలించుకుంటూ వుండి నా
సంకో కాలమాయెను. యీయన కుమారుడు పెరుమాళ్లరెడ్డి ౨౮ సంవత్సరాలు
జమాగీరు అనుభవించుకుంటూ వుండగా యీ గ్రామానుకు ఆగ్నేయభాగమందు
పొలిమేరను పొదనుకుంటి కొండయ అనే కొప్ప తనపేరు పెట్టిన చెరువు కట్టించెను.
యీ గ్రామానకు దక్షిణభాగాన మజరా గ్రామము అర్ధక్రోశము వీదను కట్టించి
రెడ్డిపల్లె అనే పేరు పెట్టెను. మున్నెకొన్న వదదేశములో సంపాదించుకొని మవులో
యిల్లు కట్టించి తోటలు ఉద్యానవనాలు చేయించి నాసంకో కాలమాయెను. యీయనకు మగ
సంతానము లేదు. ఆడసంతానమునకు దబ్బు అనే ఆయమ వుండెను. పెరుమాళ్లరెడ్డి
చనిపోయిన తరువాత భార్య అయిన నారాయణమ్మ ౨౬ సంవత్సరాలు రుద్ర
వరము గ్రామములో జమాగీరు అనుభవించుకుంటూ కొవపనహో అనుభవించు
కుంటూ వుండి రుద్రవరం కోటలో గడమంటి కొలువు వుండగా ఆ కోట రాతి కోట
కట్టించి ౨ బురుజులు కట్టించి కోట చుట్టూరు ఒగడీత తవ్వించి ఒగడీత నీరు
వర్షాకాలము అయితే పడవ ఏసుగ ప్రమాణం వుండేది. యెండకాలమైతే

నడుములు రావున్నాలు పాడువృవృండేవి. యీప్రకారము మల్లూ ఆగడీలకురాలి
14 కట్టుకట్టించెను. ఈరుద్రవరానుకుపశ్చిమం పావుకోసుమీదను పూర్వం శ్రీరంగరా
జులపల్లెఖిలముయివుండగా ఒక్కడ దానికి బదులుమజరా అయిన కొత్తూరుగ్రా
మంకట్టించెను రుద్రవరానుకు ఉత్తరము పావుకోసుమీదను నూతనముగా
గ్రామముయికట్టించి దానికి పేరు పుల్లగూరపల్లె అనే పేరు పెట్టెను. యిట్లా జరుగు
తూవుండగా రుద్రవరంగ్రామ కరిణీకము రాంశౌవా పాతికె భాగరి అయిన పాల్గా
గరము అయ్యప్పరాజు అనే కరణం రుద్రవరానుకు యీశాన్యభాగాన సమీపమం
దు నూతనముగా దేవాలయము కట్టించి దేవాలయం ప్రాకారానుకు తూర్పు
వాకిలి వానుకొని వకకోనేరు త్రవ్వించి యీదేవాలయము శ్రీశైలపర్వతాన
నుంచి వకలింగం తెప్పించి ప్రతిష్ఠచేసి ఆలింగానుకు పేరు భాస్కరనందీశ్వర
స్వామి అని పేరు ప్రసస్తము చేసెను. అందుకు మాన్యం యిప్పించెను. రుద్రవరా
నుకు ఉత్తరము అరపావుకోసు మీద కంభాలూరి మార్గాన మామిడివనము
ప్రత్తి మాందయ అనే తోపు వకవనము వేయించెను. యినారాయణమ్మగారును
తనంగా యినుపషేరంగికేంబున గారా యీరెండు నూతనముగా వేయించెను.
యీప్రకారము వుండగా కడప నుయాంగా ఇబ్బువే గనిరి పేష కషిరూకలు యివ్వక
ములతబి మేపినందున నవాబు నుయాంగా వారు రుద్రవరము థానా వేసి
కంబున గారా యినుపషేరంగి కాలులోవుండే సామాను మొదలైనవి కడపను
తెప్పించుకొనిరి. అప్పుడు యీనారాయణమ్మగారు కడప నవాబు వారితో
వున మనవి చేసికొనే నిమిత్తము తాను భడేసవారిగాం పోయి నవాబు వారి
భేటి అయి రుద్రవరం గ్రామం ఖావిందరు పర్యాన్నా ప్రాయించుకొని వస్త్రాలు బహు

మంతి తీసికొని రాయగారి రెడ్డి అనె బేతాల నవాబుల వారు యిచ్చి సుఖముగా
15 జమాగారు అనుభవించుచున్నందున దినికి లవ్వు యిచ్చి పంపించెను. అప్పుడు కొండయనగా
రాయనుప తాగు పృధయు చేయుమని అడిగితే ఆ పదానికి మేము నిమిత్తం అనికొందయు
నగారాయనుప తాగు పుయివ్యక పోయెను. యీ నారాయణమ్మ రుద్రవరము ప్ర
వేశము యీ గ్రామము అనుభవిస్తూ వుండి తుదకు యిక్కడనే కాలము చేసెను.
యీయమ్మ కుమార్తె అయిన కొండమ్మ అనే ఆయమ్మ 3 సంవత్సరాలు పర్యాంతరం
గ్రామం అనుభవిస్తూ వుండి గ్రామానకు ఆగ్నేయభాగాన అర్ధక్రోశము మేర
మనసూతనముగా చెరువు కట్టించి ఆ చెరువుకు కొండమ్మ చెరువు అని పేరు
పెట్టించెను. ఈ కొండమ్మ గ్రామము అనుభవిస్తూ వుండగా బాయరాదిఅయినబల
పతిరెడ్డి రంగారెడ్డి వీరు యిద్దరు అన్నదమ్ములు మేకమయి యీ కొండమ్మ
మీదికి యుద్ధానకు వచ్చి రుద్రవరం గ్రామము స్వాధీనపరచుకొని అనుభవిస్తూ వుండెను
యీ బలపతిరెడ్డి కొండమ్మకు అల్లుడు కనుక అల్లుని వద్దనే వుండెను. యీ బలప
తిరెడ్డి రుద్రవరానకు ఆగ్నేయ ప్రాంతమున క్రోశముమేరను పూర్వం వున్న న
సింహాస్వామి లక్ష్మమ్మ గుండాలకు దక్షిణాన సమీపాన మామిడివనం నూతనం
గా వేయించెను. తదనంతరము రుద్రవరము పోవుండే భట్టువృత్తియీనాందారు
భారతం వెంకట సోమయాజుల వారు ఆ గుండాల సమీపాన బలపతిరెడ్డిగారు
వేయించిన వనానకు విస్తారము చేయించి వనానకు ఉత్తరము సమీపాన నూతనం
గా కోనేరు కట్టించి ఆ కోనేరుకు దక్షిణాన అనుకొని నూతనముగా దేవ
ాలయం కట్టించి ఆ దేవాలయము నందు నృసింహస్వామిని ప్రతిష్ఠ చేసెను.
యీ కోనేటికి గుండాలనుంచి వృధకొంచి వచ్చి కోనేటి నుంచి పుష్పమానికొలువ

16 వెళ్ళి రుద్రవరానకు అరపావు కోసు పడమటి యంతరము వృధకమువల్ల యీ ప్రకారం
చేతను అరటి తోటలు చెరుకు తోటలు ఆకుతోటలు పసుపు తోటలు యివి మొ
దలయినవి తోటలు నిర్మాణము ఆయెను. రుద్రవరానకు ఆగ్నేయభాగమందు
పావుకోసు మీదను చెన్నకేశవస్వామి పూజారి అయిన నంబి వుశవిబంతవనము
వేయించి వనానకు పశ్చిమభాగానకు సమీపాన శిలా మంటపము కట్టించెను.
పూర్వం శ్రీ అహోబిల స్వామి అహోబిలానకుంచి పౌష్యమాసమందు మకరసంక్ర
మణామందు రుద్రవరం పర్యంతరము పారువేటకు వచ్చేది. యీ మంటపము
కట్టినపిమ్మట మంటపమునకు స్వామి వారు వేంచేసేది. అప్పుడు సరకారు తట్టు
నుంచి సమారాధన చేసి స్వామికి నైవేద్యదీపారాధనలు మొదలైనవి కయింకర్యాలు
చేయించేది. యీ ప్రకారము బలపతిరెడ్డి ౧౨ సంవత్సరములు యీ గ్రామం అ
నుభవించుకొని యిక్కడనే కాలమాయెను. యీయన తమ్ముడైన రంగారెడ్డి సదరు
గ్రామము వేరి గ్రామానకు ఆగ్నేయప్రాంతీయమందు పావుకోసు మీదను నూత
నంగా గొప్ప చెరువు కట్టించి ఆ చెరువుకు పేరు రంగారెడ్డి చెరువు అని ప్రశస్తమా
యెను. సదరు గ్రామానకు వాయువ్యభాగాన అరకోసు మీద తమ తండ్రి
పేరు పెట్టి తిమ్మాపురం అనే గ్రామము కట్టించెను. రుద్రవరానకు దక్షిణాన
అరకోసు మీద తువ్వపల్లె అనే గ్రామము కట్టించెను. రుద్రవరము గ్రామానకు
ఆగ్నేయ భాగాన పావు కోసు మీదను తన పేరను గ్రామం కట్టించి రం
గాపురము అనే పేరు పెట్టి ఆ రంగాపురములోనే వక దిగుడు భావి కట్టిం
చెను. రుద్రవరం గ్రామానకు యీశాన్యభాగమందు పావుకోసు మీదను నూ
7 తనముగా గ్రామము కట్టించి ఆ గ్రామములో ఆంజనేయ స్వామిని ప్రతిష్ఠచేసి

అగ్రహారానుకు పేరు సంజీవరాయపేట అని ప్రశస్తము చేసెను. ఆ రంగారెడ్డి చెర్వుకు ముదటి వచ్చేటందుకు రంగాపురం గ్రామానుకు తూర్పు అర కోసు మీదను ధనాయని చెరువు క్రిందనూ లు శామహా దిగువ అహోబిలానుకు వాయువ్యభాగాన రెండు కోసుల మీదను ధనాయని చెరువు వుండగా ఆ చెరువు తెగ నీళ్లు చెరువుకు పశ్చిమం రెండు కోసుల మీద వల్కలా నది పోతలుస్తూవుండగా యీ నీళ్లు తిప్పవేనని యోజన చేసి యీ రంగారెడ్డి ఆ నీళ్లు తన చెరువు పోకి రావవేనని ధనాయని చెరువుకు యీశాన్య భాగాన నుంచి వచ్చే వృదకానుకు అనకట్టు కొంతవరకు నీళ్లు ఆ ఆనకట్టు నుంచి వచ్చేటట్టుగా కాలువ తీయించి తన చెరువు పోకి వచ్చేటట్టుగా కాలువ తీయించి కత్తువ కట్టించినాడు. పెద్ద నీళ్లు కత్తువ మీదనుంచి పార్లిపోతూవుండగా కత్తువ బహు భద్రము గా కట్టించినాడు. ఆ కత్తువకు పేరు పోర్లు కత్తువ అని ప్రశస్తమయినది. రుద్రవరానుకు నైఋతి భాగాన అర్ధక్రోశము మీదను వరి మళ్లకు పశ్చిమం మూతనము గా కుంట వేయించినాడు. ఆ కుంట నీళ్లు అవతలయివతలికి పోకుండా భద్రము చేసినందున దానికి అని కత్తువ అని పేరుకెక్కెను. ఆ కుంట నీళ్ల నుంచి వరి మాగాని విస్తారంగా అవుతూవుండెను. యీ రుద్రవరానుకు యీశాన్య భాగాన ఆరు కోసుల మీదను గాలి కొండ మీద కోట నాలుగు బురుజుల దిక కట్టించి దాని పేర రంగారెడ్డి కోట అని ప్రశస్తము అయినది.

ఆ కోటకు యీశాన్య ప్రాతిపదము ముందు వృదకము ని నిత్త మైపు ఒక కుంట వేయించినాడు. యీ రీతిన ౧౨ సంవత్సరాలు ప్రభుత్వము చేసి యీ గ్రామము పో
18 నే కాలము చేసెను. యీయన కుమారుడయిన కుమార వెంకటరమణారెడ్డి 3 సంవత్సరాలు ప్రభుత్వము చేస్తూవుండగా యీ మూడు సంవత్సరాల పో)

నే వెంకటరమణారెడ్డి వద్దనే సరదారుడు కేశవరెడ్డి అనేవాడు వుండి కొంత ఫవుజు జమచేసి కర్నూలు కడప పర్యంతరము షరారతు చేస్తూవుండగా యీస మాచారము కర్నూలు కడప వారికి తెలుసు అయి భారీ జమా వున్నదని గుత్తిమురారినాయునికి ఆదవాని బసాలతుజంగు వారియొద్దకి వ్రాసియుప్పించి అక్కడనుంచి తమ్మనుకువచ్చినందున కర్నూలు కడప ఫవుజుతో కూడా మొకము యిరుద్రవరము మీద మూడునెలలు పర్యంతరము యుద్ధము చేసి పార్థివనామ సంవత్సరమందు రుద్రవరం థానా వేసుకొన్నిరి. అప్పుడు యీ రుద్రవరం కర్నూలు మనవరుఖానుని కినడుపస్తూవుండెను. యీ వెంకటరమణారెడ్డిగారు (బి) వరాన్నుంబ పరారి అయి నెలసానుకుపోయి చేరెను. యీ కర్నూలునవాబుకు ౩ సంవత్సరాల పరియంతరము నడిచెను. తదనంతరము విరోధిసంవత్సరము పాడుమండలవారితవాయి అయి యీ రుద్రవరం కడపనవాబు ఆలీమఖానుని వారితొట్టు ఆయెను. ఆమున్నంతరము పోనే రుద్రవరానుకు యీశాన్యభాగాన పంచక్రోశాల మేదను బసువాపురము పోవుండే జల్లి అక్కప్పనాయుడు యీ రుద్రవరానుకు ఆగ్నేయభాగాన పంచక్రోశాలమేదను ముత్యాలపాటిపాళెగారాబారి రంగప్పనాయుడు నెసం రెడ్డి వారు యీ మొదలైనవారు రుద్రవరము మేదను షరారతు చేస్తూవుండిరి. యీ ముయాంరా శకము పోకాల్లుం పోఖళయు అనే కొప్పు వకేవనము వేయించి వకేబావి తవ్వించెను. దీని అంచున గంటె బావుల్నావాండ్లు వనం వేయించారు. యీ ప్రకారము విళంబసంవత్సరము పర్యంతరము ౧౦ సంవత్సరాలు మయూంనా వారికి నడుస్తూవుండెను. తదనంతరము వికారిసంవత్సరము చైత్ర

19 శుద్ధ ౭ నాడు బహాదరు ఖానా రుద్రవరము వంతె ఆయెను. యీసంవత్సరము
తాను బహాదరు వారి మన్యాంతరములో పూర్వము వ్రాసిన రంగాపురము ఖిలమయి
వుండగా దానికి బదులు రంగాపురానికి పశ్చిమం సమీపాన వున్న పురాళ్లతిప్పతిం
దిను నూతనంగా గ్రామం కట్టించి ఆగ్రామానుకు పేరు సులతానుపేట సులతాను
పురము ఆయెను. యీ మన్యాంతరములో పాలెగాండ్లు జుల్లికొండలనాయుడు
రుద్రవరం ముఖాసాలు అయిన కొత్తూరు కొండమాయపల్లె యీ రెండు గ్రా
మాలు పాడుచేసి యీ రుద్రవరానుకు వచ్చి రుద్రవరం కొల్లపెట్టి దోచుకొని
బహుమందిని హతంచేసి వెళ్లిపోయెను. ఆ సులతాను శకములోనే రెడ్డివా
రున్ను షరారతు చేస్తూ వుండేది. యీ సులతాను శకములో కరణం అయ్యప
రాజు కుమారుడు తిరమలరాజు యీ వూరికి ఉత్తరము పావుకోసు మీద
మామిడి వనము వేయించి వకకోనేరు కట్టించెను. దానికి తూర్పు సంజీవ
రాయప్పేటకు పశ్చిమము కరణము లక్ష్మీపతి ఒక మామిడి వనము వే
యించి గ్రామం ఆనుకొని వక దిగుడుభావి కట్టించెను. యీ గ్రామానుకు
దక్షిణం పావుకోసు మీద కొమని వెంగయ యీ బలంగారు ౨ం తవనము
వేయించి నడభావి కట్టించెను. యీ గ్రామానుకు వుత్తరము అరపావు
కోసు మీద కేతుబసాగి అనే పరదేశి నడభావి తవ్వించి పదివేళ్లు వే
యించెను. యీ ప్రకారము ౧౦ సంవత్సరాలు సౌమ్య సంవత్సరము ప
ర్యంతరము ప్రభుత్వము చేస్తూ వుండగా సాధారణ సంవత్సరము శ్రీ
రంగపట్నము మీద సుల్తానువారితో యుద్ధం చేసే నిమిత్తమై హైదరా
బాదు తల్లుకమంచి నిజాము ప్లీష వృజు శ్రీ... పేషవే వారి ఫవృజు యింగ్లీషు

వారి ప్రభుత్వము యీయుండు ప్రభువులు వెంకటపతి శ్రీరంగపట్నము వెంగళూరు మొదలగా
యినే సుస్తావుండగా పూర్వము మిరాశీదార్లు అయిన యీరెడ్డివారు కుంపిణీవారి వల
ప్రమాదుగాను రుద్రవరము థాణా బహాదరువారికి అయివుండగా విడుదలచేసు
కొని రెడ్డివారు థాణా వేసికొనిరి. యీ జయరామిరెడ్డి ప్రభుత్వములోనే యీన
గాని పశ్లిన వారు అసదల్లిఖానుని వారికి కడపసుబా అయివుండగా యీరుద్రవరం
గ్రామానకు వచ్చి మూడు నెలల పర్యంతరము కోట ముట్టడి వేసి ఆ ఖయిదుకు పె
టకపోలేక్కరూపాయిలు తీసుకొని ముట్టడి విడిచిపోయెను. యీ అసదల్లిఖానుని
ముట్టడిలో రుద్రవరానకు ఆగ్నేయభాగాన వున్న నృసింహస్వామి విగ్రహము
భిన్నము చేసిరి. యీ మూడునెలల ముట్టడిలో అహోరాత్రం తుపాకిదెబ్బలను
చిగుండాలలో వుండే ఉదకము భూమి అంతా అదిరి ఉదకము యింకిపోయెను
తదారభ్య నీళ్లులేనందున గుండాలవద్దనున్న ఆ కోటతోటలు వగైరా పాడైపో
యెను. తదనంతరము యీ జయరామిరెడ్డివారు రుద్రవరము కోటకు రెండ్
అగడ్తలు తవ్వించి కోటచుట్టూ రుబతేరా వుంచి అగడ్తలో ఉదకము వుండేట్టు
బందోబస్తు చేసెను. తూర్పున తూర్పుపావు కోసు మీద రంగారెడ్డి చెరువుకు
దక్షిణము జయరామిరెడ్డివారు మామిడివనము వేయించెను. యీ జయ
రామిరెడ్డి ౭ సంవత్సరాల పరియంతరము రుద్రవరము గ్రామము అనుభ
విస్తూవుండి యీ గ్రామములోనే పింగళనామ సంవత్సరమందు కాలమా
౨౧ యెను. తరువాత యీయన కొమారుడు నారసింహారెడ్డిగారు ౪ సంవత్స
రాలు రౌద్రి సంవత్సర పర్యంతరము రుద్రవరము గ్రామము అనుభవిస్తూ
వుండిరి. యీ గ్రామానకు తూర్పు ౧౧ కోసుల మీద రంగారెడ్డిగారి కొత్త

కోట పోవ్వుండగా యీసంవత్సరమందే కుంఫిణీ వారికి కడపసుబా అయినందున యీతంగారెడ్డిగారి కొత్తకోటను కుంపిణీవారి పవ్వుబాకీ వచ్చెను అప్పవ్వుబాకీపోయి నారసింహారెడ్డిగారు రుజువు అయినందున యీనారసింహారెడ్డిగారిని కొత్త కోటను పశ్చిమాన ౧౮ క్రోశాలవుదను బళ్ళారిలో కయిదు చేసిరి. యీకడ ప ప్రాంతానుకు కలకటరు మనరోలు సాహెబులవారు మొదట్రు అయిరి. ఇప్పుడు రుద్రవరము కుంఫిణీ సరకారువా వల్లుతూ వున్నది. యీనారసింహా రెడ్డి ఖయిదులోనే చనిపోయినతరువాత జయరామిరెడ్డి భార్య అయిన సీతమ్మగారు నారసింహారెడ్డి భార్య అయిన సిద్ధమ్మగారు వీరియిద్దరికి కుంపిణీసరకారు తట్టునుంచి సంబళం నడుస్తున్నది. యీరెడ్డి వారి దాయాదులు నొసం ఆ ప్రాంతాల వున్నారు. పయిన వ్రాసిన యిద్దరు ఆడవారు ఆంగీరస నామసంవత్సరములో భళ్లారినుంచి తాటిపత్రికి కుంఫిణీసరకారు వారి హుకుము ప్రకారము చేరి వున్నారు. ఇద్దరికి సంతానము లేదు. యీప్రకారము రుద్రవరముగ్రామముకైఫియ్యతు పూర్వానుంచి నడిచిన వర్తమానము గ్రామములో కదీములను దరియాప్తు చేసి వారు చెప్పిన ప్రకారము పూర్వానుంచి నడిచిన నడతలు కయిఫియ్యతు ~~[illegible]~~ వ్రాయించిన వారి పేర్లు

౨౨ రుద్రవరము భలు వృత్తి యీనాందారు తెళ్లపురి నరసంభొట్లునకు ౦ సంవత్సరాలు కలవు. సదరు గ్రామము పంచాంగి మిరాశీదారుల్లు అయిన చౌడూరి మర్తి సోమయాజులు పరత భాగరి అయిన కరణం బిల్వరాజు

౧౨ ఆయుగాండ్లు యీ ప్రకారన కు నకల్గా వ్రాయించినారు. యీకయిఫియ్యతును దాఖలాలు గ్రామములో శిలాశాసనాలు తామ్రశాసనాలు

యీరెండునున్నవేవు. పూర్వము గ్రామము నిర్మాణము యైనప్పుడు వారు గంటి ప్రతాప రుద్రుని మన్వంతరము. రుద్రవరము గ్రామానుకు వ్రాసి న ఆయకట్టు వెళ్ళి సదరు భలువృత్తి నరసంభట్లు వారి వద్దవుండెగనుక ఆ వా ఖిలా పేరదగాను యీ కయిఫియ్యతు వ్రాసినారు

యీ రుద్రవరము గ్రామములో ఉత్పన్న ధాన్యాల వివరము.

౧ పెద్ద బుడమ వడ్లు	౧ రాగులు
౧ జొన్నలు	౧ ఆముదాలు
౧ వెలవడప్పు వడ్లు	౧ కొఱ్ఱలు
౧ అలసందలు	౧ ఆరుకెలు
౧ మినుములు	౧ వులవలు
౧ పెసలు	౧ సజ్జలు
౧ కందులు	౧ యిత్రపత్తి.

యీ ప్రకారము పంట ఉత్పత్తి అవుతూవున్నది. వస్త్రాల ఉత్పత్తి వివరము.

౧ ముతక ధోవతులు	౧ ముతక పొర్వాలు
౧ ముతక చీరలు	౧ ముతక రుమాలలు.

యీ ప్రకారము నేస్తూవున్నారు. భూకాసన్నమయిన బట్టలు నేసేది 23 వేడు. యీ రుద్రవరాన్నుంచి వడ్లు అమ్మడానుకు నాసం ఆప్రాంతాలకు తీసుకుపోతున్నారు. కడమ ధాన్యాలు వారాళ్లనే ఖర్చు ఔతుతూవున్నది. యీ రుద్రవరానుకు ఆగ్నేయ భాగాన రెండు కోసులమీద కన్నూలు తాలూకా శ్రీ నరసాపురము వద్ద కొండమీ

అప్పతూవున్నవి. అక్కడనుంచి యినుపరాళ్లు తెచ్చి యినుమును తయారు చేస్తూవున్నారు. వజ్రాలగనులు పెద్దదైనవి లేవు. యీ భూమినుంచి విభూతి ఉత్పన్నము యేమి లేదు. యీగ్రామానుకు మజురాలు పెరువ్వలు పరాంతరాలు దేవాలయాలు కుంటలు బస్తీగా వ్యుండే వివరము.

౧ కేసుబారుద్రవరం బస్తీ	దేవాలయాలు
౧ మజరా సలతానుపురము	౧ భాస్కరనందీశ్వరస్వామిబస్తీ
౧ మజరా కొత్తూరు	౧ ఆంజనేయస్వామిబస్తీ
౧ మజరా కొండయపల్లె	౧ గుట్టకొండ నృసింహస్వామిబస్తీ
౧ మజరా పుల్లగూరపల్లె	౩ బేచరాఖు
౧ మజరా సంజీవరావుపల్లె	౧ ఖాద్రి నృసింహస్వామి
౧ మజరా రెడ్డిపల్లె	౧ చెన్నకేశవస్వామి
౧ మజరా తువ్వపల్లె	౧ ప్రతాపరుద్రేశ్వరస్వామి.

యీబస్తీ వ్యుండే దేవళాలకు సరకారునుంచి తనఖ్వాకు నడుస్తూ వ్యున్నది. శ్రీ అహోబిల స్వామికి నెలకి రహావీలు ౧౦లు నడుస్తూ వ్యున్నది.

౨౪ యీగ్రామానుకు పరాంతరాలు బస్తీ బేచరాఖు వ్యుండే వివరం.

౧౦ బస్తీ	౧ కామయి పెంగయవనం
౧ నంబి వెంకటవనం	౧ తిరుమలరావు
౧ భారతాల వెంకటసోమయాజి	౧ లక్ష్మిపతి
౧ కురుబనాగి	౧ కొల్లంహోబళయ ౧ పత్తిమాదయ
౧ జయరామరెడ్డిగారువచ్చినది	౧ కన్నెబోయిన గారివిందు

౧ మజురారెడ్డి పల్లెవొ వ్వంటే గాజుల పల్లె వాండ్లు కోవేరు. ౧ కొల్లాల భావి

జువంలో బావులు బస్తీ ౧౦. చెరువులు కుంటలు బస్తీ

౧ పెదరాజు చెరువు ౧ కొదవ కుంటలు శికస్తు బాపతు.

౧ చినరాజు చెరువు ౧ పెద్ద భావి ౧ గణేశుని భావి ౧ వేండిమాముల భావి.

౧ రంగారెడ్డి చెరువు ౧ అయ్యపరాజు ౧ బాళ్ళ పల్లి వాండ్లు ౧ కొల్లం వాండ్లది.

౧ కంటి కొండయ చెరువు. ౧ తిరువుల రాయనివారు ౧ తిమ్మవ్వ భావి

యీ గ్రామానకు అష్ట దిక్కులు వివరము.

౧ ఐంద్రకు కోసు మీద పర్వతంగుట కొండ

౧ ఆగ్నేయానకు ౩ కోసుల మీద దిగువ [illegible]బలం

౧ యామ్యానకు కోసు మీద నాగుల వరము

౧ నైఋతికి అర్థ క్రోసు మీదను కొత్తపల్లి

౧ వరుణానకు ౧ కోసుల మీద బలకె యూరు

౧ వాయువ్యానకు ౧ కోసు మీద నాగిరెడ్డి పల్లె

౧ కౌబేరునకు అర్థ కోసు మీద నాసాపురం

౧ యీశాన్యానకు ౧ కోసు మీద అరణ్యం యర్రచెరువు.

35 రుద్రవరము కరణాము బుచ్చిరాజు వ్రాలు

కమ్ము తం గుర్వడి సమ్మతిన నాగేశము వ్రాలు

పాలసాగరము అప్పయ్య వ్రాలు

యీ కయిఫియ్యతు వ్రాసినది రుద్రవరము కరణాము అయ్య

పరాజు. అంగీరస సంవత్సర కార్తీక బహుళ ౧౩ అంగారక వారము

సన్ ౧౨౨౨ ఫసలీ వరాహో డిశంబరు ౨౧ తారీఖునాడు సన్ ౧౮౧౨ యిసవీ మొకాం రుద్రవరము వయిపోసిను.

శం జ్ఞా ఆనందరావు యిలాకే శిలాశాసనాలు.

తామ్రశాసనాలు కైఫీయత్తులు వగయిరా దరియాప్తి సుబాకెడప తాలూకా గిద్దలూరు వగైరా (వా౹ కళ్ళలతాల్లము క్యాంపు జేసావారు సరవియర్ జనరల్ తఖ్తునంబరు వృందేసదరు రావు మజ్కూరు రుజూ

Restored by M.V. Raghavacharya.
5-2-45.

[illegible]
15-2-45